



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక　PEN POWER TELUGU DAILY　ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1　సంచిక : 38　పేజీలు : 8　సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ)　ప్రచురణ : కావలి, నెల్లూరుజిల్లా　శనివారం 20 డిసెంబర్ 2025　వెల : 1/-రూ ॥

VOLUME :1　ISSUE : 38　PAGES : 8　EDITOR : G. A. RAO ( ANAND GANTYADA )　PUBLISHED : KAVALI, NELLORE DIST,　SAT 20 DECEMBER 2025　PRICE :　1/- RS

Simultaneously Published form :　,SPSR Nellore, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa, Hyderabad, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


# ఆ రెండు నగరాల్లో మెట్రో రైలు సేవలు అత్యంత ఆవశ్యకం

## కేంద్రమంత్రి ఖట్టర్ కు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి

- కేంద్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి ఖట్టర్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులపై కీలక చర్చ
- మెట్రో ప్రాజెక్టులను వెంటనే ఆమోదించాలని విజ్ఞప్తి
- కేంద్రానికి సమర్పించిన డీపీఆర్‌లు పంపినట్టు వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా, శుక్రవారం కేంద్ర గృహ నిర్మాణం, పట్టణాభివృద్ధి వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన విశాఖపట్నం, విజయవాడలలో మెట్రో రైలు ప్రాజెక్టులను వెంటనే ఆమోదించాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ రెండు నగరాల్లో పెరుగుతున్న జనాభా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెట్రో రైలు సేవలు అత్యంత ఆవశ్యకమని చంద్రబాబు మంత్రికి వివరించారు. మెట్రో ప్రాజెక్టులకు సంబంధించి సమర్పించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలను (డీపీఆర్) ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ పరిశీలనకు పంపినట్లు ఆయన తెలిపారు.
ఈ డీపీఆర్‌లను క్షుణ్ణంగా పరిశీలించి, వీలైనంత త్వరగా అనుమతులు మంజూరు చేయాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పట్టణ రవాణా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఈ ప్రాజెక్టులు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. కేంద్ర మంత్రి దీనిపై సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.

## హర్దీప్ పూరీతో సీఎం చంద్రబాబు భేటీ... నెల్లూరు బీపీసీఎల్ ప్రాజెక్టు శంకుస్థాపనకు ఆహ్వానం



- కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ పూరీతో సీఎం చంద్రబాబు భేటీ
- నెల్లూరు బీపీసీఎల్ రిఫైనరీ శంకుస్థాపనకు ఆహ్వానం
- రూ. 96,862 కోట్ల భారీ పెట్టుబడితో ప్రాజెక్ట్ ఏర్పాటు
- ఇప్పటికే 6,000 ఎకరాలు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం
- ప్రాజెక్ట్‌తో భారీగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని వెల్లడి

వివరాలు 2లో..

## బెట్టింగ్ యాప్స్ కేసు... క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ



- అక్రమ బెట్టింగ్ యాప్ కేసులో పలువురు ప్రముఖుల ఆస్తులు జప్తు
- మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ
- నటుడు సోనూ సూద్, మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి ఆస్తులు కూడా సీజ్
- రూ.1000 కోట్లకు పైగా విలువైన 1%ఇ-ఎవ్% మనీలాండరింగ్ కేసులో చర్యలు

వివరాలు 2లో..

## వయనాడ్ అడవుల్లో దొరికే మూలికను వాడుతున్నాను:

### మోదీ సహా ఎంపీలతో ప్రియాంక గాంధీ చర్చ



- సమావేశాలు ముగిసిన అనంతరం ఎంపీలకు స్పీకర్ తేనీటి విందు
- ఆ మూలిక వల్ల తనకు అలర్జీ సమస్యలు పూర్తిగా తగ్గిపోయాయన్న ప్రియాంక
- వీబీ-జీ రామ్ జీ బిల్లును అర్ధరాత్రి ఆమోదించడంపై ఎంపీల ప్రశ్న
- ప్రతిపక్షాల గొంతులు అలసిపోవద్దని తాను కోరుకున్నానని మోదీ సరదా వ్యాఖ్య

వివరాలు 2లో..

## ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో నాకు తెలుసు

- చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టబోమని లోకేశ్ హెచ్చరిక
- టీడీపీలో 'అలక' అనే జబ్బు ఉందని వ్యాఖ్య
- గత ప్రభుత్వంలో తమ నేతలను తీవ్రంగా వేధించారని ఆరోపణ
- కార్యకర్తల త్యాగాల వల్లే 164 సీట్లు వచ్చాయని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:చట్టాన్ని ఉల్లంఘించి గతంలో అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో తనకు బాగా తెలుసని ఏపీ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. ఈరోజు రాజమండ్రిలో జరిగిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. టీడీపీని భూస్థాపితం చేస్తామన్న వారి కలలు నెరవేరలేదని, ఎన్టీఆర్ స్థాపించిన ఈ పార్టీ మరో వందేళ్లు బలంగా నిలబడుతుందని ధీమా వ్యక్తం చేశారు.టీడీపీలో

వివరాలు 2లో..

## ఈ విధంగా మాట్లాడడం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనం

- జగన్ బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారన్న గంటా
- చంద్రబాబుపై ఏకవచన ప్రయోగంపై తీవ్ర అభ్యంతరకరమని వ్యాఖ్యలు
- రుషికొండ ప్యాలెస్ ఖర్చుపై జగన్ అసత్యాలు చెబుతున్నారని ఆరోపణ
- ప్రజాధనం దుర్వినియోగం చేసి గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శలు



వివరాలు 2లో..

## బంగ్లాదేశ్‌లో దారుణం.. హిందూ యువకుడిని కొట్టి చంపి, దహనం చేసిన అల్లరిమూక



- బంగ్లాదేశ్ వ్యాప్తంగా కొనసాగుతున్న హింసాత్మక ఘటనలు
- దైవదూషణ ఆరోపణలతో హిందూ యువకుడి హత్య
- మమతా బెనర్జీపై బీజేపీ తీవ్ర వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్:బంగ్లాదేశ్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. దైవదూషణకు పాల్పడ్డాడన్న ఆరోపణలతో దీపు చంద్ర దాస్ అనే హిందూ యువకుడిని అల్లరిమూక అత్యంత కిరాతకంగా కొట్టి చంపింది. అనంతరం అతని మృతదేహాన్ని ఓ చెట్టుకు కట్టేసి నిప్పంటించింది. మైమెన్‌సింగ్ జిల్లాలోని భలుకా ప్రాంతంలో జరిగిన ఈ అమానుష ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర కలకలం రేగింది.వివరాల్లోకి వెళితే... భలుకా ప్రాంతంలో నివాసముంటున్న దీపు చంద్ర దాస్ స్థానికంగా ఓ గార్మెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి మహమ్మద్ ప్రవక్తపై అతడు అనుచిత వ్యాఖ్యలు చేశాడనే ఆరోపణలు వ్యాపించాయి. దీంతో ఎలాంటి విచారణ చేపట్టకుండానే,

వివరాలు 2లో..

## 9 మంది ఎమ్మెల్యేలతో పవన్ కల్యాణ్ వన్ టు వన్ సమావేశాలు

- జనసేన ఎమ్మెల్యేలతో పవన్ కల్యాణ్ సమీక్ష సమావేశాలు
- నియోజకవర్గాల అభివృద్ధి, సమస్యలపై ప్రధానంగా చర్చ
- 9 మంది శాసనసభ్యులతో ముఖాముఖి భేటీలు
- మండలి బుద్ధ ప్రసాద్‌తో మొదలైన సమావేశాల పరంపర

వివరాలు 2లో..



## గ్రీన్ కార్డ్ లాటరీని నిలిపివేసిన ట్రంప్.. కాల్పుల ఘటనతో సంచలన నిర్ణయం

- వలస విధానంపై ట్రంప్ మరో కఠిన వైఖరి
- అమెరికాలో గ్రీన్ కార్డ్ లాటరీ కార్యక్రమాన్ని నిలిపివేసిన ట్రంప్
- చాలా కాలంగా గ్రీన్ కార్డ్ లాటరీని వ్యతిరేకిస్తున్న ట్రంప్

పెన్ పవర్ డెస్క్:వలస విధానంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. బ్రౌన్, ఎంఐటీ యూనివర్సిటీల్లో కాల్పులకు పాల్పడిన నిందితుడు లాటరీ వీసా ద్వారానే దేశంలోకి ప్రవేశించాడని

వివరాలు 2లో..



## అద్భుతమైన వార్తను పంచుకున్నారు...

### ఆనంద్ మహీంద్రాకు థ్యాంక్స్ చెప్పిన సీఎం చంద్రబాబు



- అంతర్జాతీయంగా సత్తా చాటుతున్న మన అరకు కాఫీ
- నానోలాట్ సిరీస్ పేరుతో ప్రత్యేక కాఫీ.. కిలో ధర రూ. 10,000
- ఆన్‌లైన్‌లో విడుదలైన గంటల వ్యవధిలోనే పూర్తి అమ్మకాలు
- నాంది ఫౌండేషన్ 25 ఏళ్ల కృషి ఫలితమే ఈ విజయమన్న ఆనంద్ మహీంద్రా
- ప్రత్యేక అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు

వివరాలు 2లో..

## ఉద్యోగ అభ్యర్థుల నిజాయతీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి




- హైదరాబాద్‌లో పీఎస్‌సీ చైర్మన్ల జాతీయ సదస్సును ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము
- నైపుణ్యం లేకపోయినా శిక్షణతో మెరుగుపరచవచ్చు, నిజాయతీ లోపిస్తే కష్టమని వ్యాఖ్యలు
- అణగారిన వర్గాలకు సేవ చేయాలనే దృక్పథం అభ్యర్థుల్లో ఉండాలని సూచన

వివరాలు 2లో..

## కొడాలి నానికి షాక్.. క్రికెట్ బెట్టింగ్‌లో పట్టుబడ్డ ప్రధాన అనుచరుడు

- మాజీ మంత్రి కొడాలి నాని ప్రధాన అనుచరుడు వినోద్ అరెస్ట్
- ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడుతుండగా పట్టుకున్న పోలీసులు
- వినోద్ నుంచి రూ.50 వేలు, సెల్‌ఫోన్ స్వాధీనం
- గతంలో పేకాట శిబిరాలు నడిపినట్లు పోలీసుల గుర్తింపు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న గుడివాడ పోలీసులు

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# కమలంతో కయ్యం... జగన్ సిద్ధమేనా ?

వ్యవహారం అటు తిరిగి ఇటు తిరిగి బీజేపీతో వైసీపీ యుద్ధం అన్నట్లుగా మారుతోంది. ఏపీలో మెడికల్ కాలేజీల వ్యవహారంలో వైసీపీ మొదటి నుంచి బిగ్ సౌండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రైవేట్ కి ఈ కళాశాలలను అప్పగిస్తున్నారు అని వైసీపీ గట్టిగా మాట్లాడుతోంది, విద్యా వైద్యం ప్రైవేట్ పరం చేస్తున్నారు అని అంటోంది. దీని వల్ల పేదలు పూర్తిగా నష్టపోతారు అని వాదిస్తోంది. ఇక కోటి సంతకాల పేరుతో దీని మీద వైసీపీ పెద్ద ఎత్తున ఉద్యమించింది. ఈ కోటి సంతకాలను తీసుకుని వెళ్ళి గవర్నర్ కి వినతిపత్రం అందించింది. ఈ సందర్భంగా జగన్ చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపాయి.

**జైలులో పెడతా అంటూ :**
జగన్ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తున్న విషయంలో కూటమి ప్రభుత్వం మీద ఫైర్ అవుతున్నారు. ఆయన నేరుగా చంద్రబాబు నే టార్గెట్ చేస్తున్నారు. ఈ విషయంలో ఇతర పార్టీలను ఆయన అనడం లేదు, ఇక ఆయన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ ప్రైవేట్ మెడికల్ కాలేజీలుగా మారుస్తున్న విషయంలో ఎవరెవరు ఉన్నారో వారిని అందరినీ కూడా తాము అధికారంలోకి వస్తే జైలులో పెడతామని సంచలన ప్రకటన చేశారు. అయితే ఆయన మాటలకు టీడీపీ నుంచి ఎటూ రియాక్షన్ ఉంటుంది. కానీ బీజేపీ నుంచి స్ట్రాంగ్ రియాక్షన్ వచ్చింది. అది కూడా కూటమిలో మంత్రిగా ఉన్న సత్యకుమార్ యాదవ్. నిజమే ఆయన రియాక్ట్ కావాల్సిందే. ఎందుకంటే ఆయనే ఆ శాఖను చూస్తున్నారు, పైగా వైద్య ఆరోగ్య మంత్రిగా ఉంటూ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ఇవ్వడం వల్ల ఏపీకి మేలు జరుగుతుందని ఆయన చాలా స్పష్టంగా చెబుతున్నారు.

**దమ్ముంటే జైలులో పెట్టు :**
వైసీపీకి ఊహించని విధంగా బీజేపీ నుంచి ఘాటైన రియాక్షన్ వచ్చింది. మంత్రి సత్యకుమార్ యాదవ్ జగన్ చేసిన ప్రకటన మీద మాట్లాడుతూ దమ్ముంటే తనను అరెస్టు చేయమని భారీ సవాల్ నే చేశారు. మెడికల్ కాలేజీలను సొంతం చేసుకున్న వారిని అధికారంలోకి వచ్చిన రెండు నెలలలో పంపుతాను అంటున్న జగన్ ముందు తనను జైలులో పెట్టించాలని సత్యకుమార్ యాదవ్ దీని మీద మాట్లాడుతూ ఫైర్ అయ్యారు జగన్ వి బెదిరింపు రాజకీయాలు అని ఆయన మండిపడ్డారు. ఇది ఆటవిక మనస్తత్వానికి నిదర్శనం అని అన్నారు.

**పీపీఏతోనే మేలు :**
తాము పేదలకు మరింత తొందరగా విద్య వైద్యం అందించాలన్న ఉద్దేశ్యంతోనే పీపీపీ మోడల్ లో వెళ్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు. అయితే జగన్ మాత్రం పీపీ విధానంలో ఆసుపత్రులు కళాశాలలు నిర్మాణం చేయడానికి ముందుకు వచ్చే సంస్థలను వ్యక్తులను జైలుకు పంపిస్తామని చెప్పడమేంటి అని ఆయన ప్రశ్నించారు. జగన్ వారిని జైలుకు పంపించలేరు సరికదా తల వెంట్రుక సైతం పీకలేరని ఆయన అన్నారు.

**ముందు మీ జైలు చూసుకోండి :**
జగన్ అవినీతికి సంబంధిని దాదాపుగా ముప్పయి దాకా కేసులు ఉన్నాయని ఆయన తాను జైలుకు పోకుండా చూసుకుంటే బెటర్ అని మంత్రి ఎద్దేవా చేశారు. నిజానికి ఈ పీపీపీ విధానం అన్నది కేంద్ర ప్రభుత్వం విధానపరంగా తీసుకున్న నిర్ణయం అని మంత్రి అంటున్నారు. ఎన్డీయే ప్రభుత్వం నీతి అయోగ్ ప్రతిపాదనతో తీసుకున్న డెసిషన్ అన్నారు. అలాగే న్యాయ స్థానాలు, పార్లమెంటరీ స్థాయీ సంఘం దీనిని సమర్ధించాయని చెప్పారు. కేవలం ఏపీ మాత్రమే కాదు దేశంలో 29 రాష్ట్రాలలో ఈ పీపీపీ మోడల్ అమలు అవుతొందని మంత్రి చెప్పారు. అందువల్ల జగన్ కి కనుక ధైర్యం ఉంటే తనను జైలుకు పంపించాలని ఆలాగే తన మీద సీబీఐ విచారణ కోరాలని ఆయన సవాల్ చేశారు.

**మధ్యలో బీజేపీ :**
నిజానికి బీజేపీ ఈ విధంగా అనూహ్యంగా మధ్యలోకి వస్తుందని వైసీపీ ఊహించి ఉండదని అంటున్నారు. ఇది కేవలం టీడీపీ వర్సెస్ వైసీపీగా మారిస్తే రాజకీయంగా తమకు లాభంగా ఉంటుందని వైసీపీ వ్యూహంగా ఉంది. కానీ ఏకంగా బీజేపీ కేంద్ర ప్రభుత్వం నీతి అయోగ్ ఇలా అన్నీ ముందుకు వస్తే కనుక వైసీపీ ఏమి చేస్తుందన్నదే అతి పెద్ద చర్చగా ఉంది. జగన్ కూడా ఈ తీరున బీజేపీ మంత్రి నుంచి ఘాటు రియాక్షన్ ఊహించి ఉండరని అంటున్నారు. ఇప్పటిదాకా వైసీపీ బీజేపీని విమర్శించినది లేదు, ఏ విషయం అయినా కూడా టీడీపీనే టార్గెట్ చేస్తూ వస్తోంది. మరి బీజేపీ ఇంత క్లారిటీగా చెప్పిన తరువాత ఏకంగా మంత్రి సవాల్ చేసిన తరువాత వైసీపీ మౌనంగా ఉంటే ఏ మాత్రం కుదరదు, అలాగని కమలంతో కయ్యానికి సిద్ధంగా ఉంటుందా అన్నదే ఇపుడు ఆసక్తిని కలిగించే విషయంగా ఉంది. చూడాలి మరి. ఈ బిగ్ ట్విస్ట్ లో వైసీపీ ఎలా రియాక్ట్ అవుతుందో.

# గ్రీన్ కార్డ్ లాటరీని నిలిపివేసిన ట్రంప్.. కాల్పుల ఘటనతో సంచలన నిర్ణయం

- మొదటి పేజి తరువాయి

తేలడంతో, గ్రీన్ కార్డ్ లాటరీ కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ట్రంప్ ఆదేశాల మేరకు యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ ఈ కార్యక్రమాన్ని నిలిపివేయాలని ఆదేశించినట్లు హోంల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోమ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో తెలిపారు. "ఇంతటి ఘోరానికి పాల్పడిన వ్యక్తిని మన దేశంలోకి అసలు అనుమతించాల్సింది కాదు" అని ఆమె పేర్కొన్నారు.
పోర్చుగల్ జాతీయుడైన క్లాడియో నెవెస్ వాలెంటె (48), బ్రౌన్ యూనివర్సిటీలో కాల్పులు జరిపి ఇద్దరు విద్యార్థులను చంపి, మరో తొమ్మిది మందిని గాయపరిచాడు. అలాగే ఎంఐటీలో ఒక ప్రొఫెసర్‌ను కూడా హత్య చేశాడు. ఆ తర్వాత గురువారం సాయంత్రం తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. నిందితుడు 2017లో డైవర్సిటీ వీసా లాటరీ ద్వారానే చట్టబద్ధమైన శాశ్వత నివాస హోదా పొందాడని యూఎస్ అటార్నీ లియా ఫోలీ తెలిపారు.అమెరికాలో తక్కువ ప్రాతినిధ్యం ఉన్న దేశాల వారికి ప్రతి ఏటా లాటరీ పద్ధతిలో 50,000 గ్రీన్ కార్డులు జారీ చేసేందుకు కాంగ్రెస్ ఈ డైవర్సిటీ వీసా ప్రోగ్రామ్‌ను రూపొందించింది. ట్రంప్ చాలాకాలంగా ఈ లాటరీ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారు. తాజా ఘటనను కారణంగా చూపి తన వలస విధాన లక్ష్యాలను ముందుకు తీసుకెళుతున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నిర్ణయంపై న్యాయపరమైన సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంది.

# బంగ్లాదేశ్‌లో దారుణం..హిందూ యువకుడిని కొట్టి చంపి, దహనం చేసిన అల్లరిమూక

- మొదటి పేజి తరువాయి

వందలాది మందితో కూడిన మూక అతడిని చుట్టుముట్టి కర్రలతో దాడి చేసి హతమార్చింది. ఆ తర్వాత మృతదేహానికి నిప్పు పెట్టినట్లు సమాచారం. మృతుడిని దీపు చంద్ర దాస్‌గా భలుకా పోలీసులు ధృవీకరించారు.ఈ ఘటనపై బీజేపీ పశ్చిమ బెంగాల్ శాఖ తీవ్రంగా స్పందించింది. దీపు చంద్ర దాస్‌ను కొట్టి, ఉరితీసి, సజీవదహనం చేశారని పేర్కొంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన హింసతో ఈ ఘటనను పోల్చింది.బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా స్పందిస్తూ, "బంగ్లాదేశ్‌లో ఇస్లామిక్ తీవ్రవాదులు దీపు చంద్ర దాస్‌ను కిరాతకంగా చంపేశారు. ఇస్లామిక్ తీవ్రవాదాన్ని అదుపు చేయనప్పుడు, మైనారిటీలకు రక్షణ కరవైనప్పుడు ఎలాంటి దారుణాలు జరుగుతాయో ఈ ఘటనే నిదర్శనం" అని విమర్శించారు. పశ్చిమ బెంగాల్‌లో కూడా మమతా బెనర్జీ తన రాజకీయ ప్రయోజనాల కోసం హిందువులను రెండో శ్రేణి పౌరులుగా మార్చేస్తున్నారని ఆయన ఆరోపించారు.ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో దేశవ్యాప్తంగా అశాంతి నెలకొంది. విద్యార్థి నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హాదీ మృతి తర్వాత పలు ప్రాంతాల్లో నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఈ క్రమంలోనే మైనారిటీల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. చిట్టగాంగ్‌లోని భారత డిప్యూటీ హైకమిషన్ కార్యాలయం వద్ద కూడా నిరసనకారులు భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# అద్భుతమైన వార్తను పంచుకున్నారు... ఆనంద్ మహీంద్రాకు థ్యాంక్స్ చెప్పిన సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌లోని అరకు కాఫీ ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన ఆదరణ పొందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. అరకు కాఫీకి చెందిన 'నానోలాట్ సిరీస్' విడుదలైన కొద్ది గంటల్లోనే అమ్ముడుపోవడంపై ఆయన స్పందించారు. ఈ శుభవార్తను పంచుకున్నందుకు పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రాకు ధన్యవాదాలు తెలిపారు. అరకు రైతులకు ఆనంద్ మహీంద్రా అందిస్తున్న నిరంతర మద్దతును చంద్రబాబు ప్రశంసించారు. ఒక సిరీస్ విడుదలైన ఒక్క రోజులో, మరొకటి కేవలం కొన్ని గంటల్లో అమ్ముడుపోవడం అరకు కాఫీ ప్రత్యేకతకు లభిస్తున్న ప్రపంచ స్థాయి గుర్తింపునకు నిదర్శనమని అన్నారు. అరకు కాఫీని ప్రపంచ ప్రఖ్యాత బ్రాండ్‌గా తీర్చిదిద్దిన నాంది ఫౌండేషన్‌కు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

అంతకుముందు, అరకు కాఫీ తాజా ఘనత గురించి ఆనంద్ మహీంద్రా ట్వీట్ చేశారు. "ఆంధ్రప్రదేశ్‌లోని అరకు లోయ ఖ్యాతి మరోసారి అంతర్జాతీయ స్థాయికి చేరింది. ఇక్కడి కాఫీ బ్రాండ్ 'అరకు కాఫీ' సరికొత్త రికార్డు సృష్టించింది. తాజాగా విడుదల చేసిన 'నానోలాట్ సిరీస్' కాఫీ కిలో ఏకంగా రూ. 10,000 ధర పలికింది. ఇంతటి ఖరీదైనప్పటికీ, ఆన్‌లైన్‌లో అమ్మకానికి పెట్టిన రెండో విడత కాఫీ కేవలం రెండు గంటల్లోనే పూర్తిగా అమ్ముడుపోవడం విశేషం. తొలి విడత కాఫీ 24 గంటల్లోనే అమ్ముడైంది.అత్యంత అరుదైన, స్వచ్ఛమైన కాఫీగా ఈ నానోలాట్ సిరీస్‌ను పరిచయం చేశారు. ఒక్కో రైతు తమకు కేటాయించిన చిన్న చిన్న క్షేత్రాల్లో, చాలా తక్కువ పరిమాణంలో ఈ కాఫీని పండిస్తారు. ఆ గింజలను మైక్రో-బ్యాచ్‌లలో వేయించి, వాటి సహజమైన రుచి, సువాసనలు కోల్పోకుండా ప్యాక్ చేస్తారు. అందుకే దీనికి అంతర్జాతీయ మార్కెట్‌లో ఇంతటి డిమాండ్ ఏర్పడింది. భారతీయ అరేబికా కాఫీకి ఇప్పటివరకు లభించిన అత్యధిక ధరలలో ఇది ఒకటిగా నిలిచింది.ఈ అద్భుత విజయం వెనుక నాంది ఫౌండేషన్ 25 ఏళ్ల అవిశ్రాంత కృషి ఉంది. అరకు లోయలోని గిరిజన రైతుల జీవితాలను మార్చేందుకు ఈ సంస్థ విశేషంగా పనిచేస్తోంది. సాధారణంగా ద్రాక్ష సాగులో వాడే 'టెర్రొయిర్' (%uవతీతీశీఱతీ%) అనే ప్రత్యేక పద్ధతిని కాఫీ సాగులో ప్రవేశపెట్టింది. స్థానిక నేల, సూక్ష్మ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులను మార్చడం ద్వారా అరకు కాఫీకి ప్రపంచస్థాయి గుర్తింపును తీసుకొచ్చింది. ఈ ఘనత సాధించిన నాంది ఫౌండేషన్ అధిపతి మనోజ్ కుమార్ బృందానికి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి" అని ఆనంద్ మహీంద్రా వివరించారు.

# ఈ విధంగా మాట్లాడడం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనం

వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు అడుగులేస్తుంటే, ప్రగతిని అడ్డుకునేలా మాట్లాడటం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి హోదాలో పనిచేసిన వ్యక్తి, కాంట్రాక్టర్లను జైలుకు పంపుతానంటూ బెదిరింపులకు దిగడం తగదని హితవు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వంటి సీనియర్ నేతను ఏకవచనంతో సంబోధించడం ఆయన స్థాయిని మరింత దిగజార్చుతోందని విమర్శించారు. ఈ మేరకు ట్వీట్ చేశారు.
"అధికారంలోకి వస్తే.. మెడికల్ కాలేజీలను దక్కించుకున్న కాంట్రాక్టర్లను, నిర్వాహకులను రెండు నెలల్లో జైలుకు పంపుతానంటూ బెదిరింపులకు దిగడం ముఖ్యమంత్రి హోదాలో పని చేసిన వ్యక్తికి ఏమాత్రం తగదు. దేశ రాజకీయాల్లో ఎంతో సీనియరైన, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని ఏకవచనంతో సంబోధించడం, చంద్రబాబు గారి మాటలు విన్న కలెక్టర్లు తలలు బండకేసి బాదుకోవాలి అంటూ అభ్యంతర వ్యాఖ్యానాలు చేయడం తీవ్ర ఆక్షేపణీయం. రుషికొండ ప్యాలెస్ కోసం రూ.453 కోట్లు ఖర్చు చేసిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడా మొత్తం రూ.240 కోట్లేనని బుకాయించడం ఆయన రెండు నాల్కల ధోరణికి నిదర్శనం. రూ.7 కోట్ల ఆదాయం వచ్చే టూరిజం భవనాలను
వైసీపీ హయాంలో కూలగొట్టారు. ప్రత్యేకంగా తన కుటుంబం కోసం ప్యాలెస్ కట్టుకోవడానికి వందల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినందుకు ప్రశ్చాతాపం చెందకుండా "రుషికొండ ప్యాలెస్ బ్రహ్మాండమైన భవనం, విశాఖకు తలమానికం.. ప్రత్యేక ఆకర్షణ.." అంటూ గొప్పలు చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే" అని గంటా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# ఉద్యోగ అభ్యర్థుల నిజాయతీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రభుత్వ ఉద్యోగాల కోసం అభ్యర్థులను ఎంపిక చేసేటప్పుడు వారి నిజాయతీ, సమగ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉద్బోధించారు. ఈ రెండు లక్షణాలు అత్యంత కీలకమని, వీటి విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని ఆమె స్పష్టం చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమైన రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల (పీఎస్సీ) చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ఆమె ప్రారంభించి కీలక ప్రసంగం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, "అభ్యర్థులలో నైపుణ్యాలు లేదా సామర్థ్యాలు తక్కువగా ఉంటే, వాటిని శిక్షణ కార్యక్రమాలు, ఇతర వ్యూహాల ద్వారా మెరుగుపరచవచ్చు. కానీ, సమగ్రత, నిజాయతీ లోపిస్తే మాత్రం పరిపాలనలో అధిగమించలేని పెను సవాళ్లు ఎదురవుతాయి. అందుకే నియామక ప్రక్రియలో చిత్తశుద్ధికి కమిషన్లు పెద్దపీట వేయాలి" అని అన్నారు. ప్రభుత్వ సేవకులుగా బాధ్యతలు చేపట్టాలనుకునే యువతకు సమాజంలోని అట్టడుగు వర్గాలు, బలహీన వర్గాల కోసం పనిచేయాలనే తపన ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

**మహిళల పట్ల సున్నితత్వం అవసరం**
ప్రభుత్వ పాలనలో మహిళల అవసరాలు, ఆకాంక్షల పట్ల సివిల్ సర్వెంట్లు మరింత సున్నితంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని రాష్ట్రపతి నొక్కి చెప్పారు. "పబ్లిక్ సర్వీస్ కమిషన్లు అభ్యర్థులలో జెండర్ సెన్సిటైజేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. అప్పుడే ప్రభుత్వ పథకాలు, సేవలు మహిళలకు మరింత సమర్థవంతంగా చేరతాయి" అని ఆమె వివరించారు. నిష్పాక్షికత, కొనసాగింపు, స్థిరత్వం వంటి కీలక లక్షణాలను ప్రభుత్వ పాలనకు అందించేది 'శాశ్వత కార్యనిర్వాహక వర్గం' అని, ఈ వర్గాన్ని ఎంపిక చేసే బాధ్యత పీఎస్సీలదేనని ఆమె గుర్తుచేశారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలలో ప్రజోపయోగ విధానాలు సక్రమంగా అమలు కావాలంటే ఈ అధికారుల సమగ్రత, సున్నితత్వం, సామర్థ్యం చాలా ముఖ్యమని తెలిపారు.

**'వికసిత భారత్' లక్ష్య సాధనలో కీలక పాత్ర**
మారుతున్న సాంకేతిక సవాళ్లను ముందుగానే ఊహించి, నియామక ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయతను బలోపేతం చేయడంపై కమిషన్లు దృష్టి సారించాలని రాష్ట్రపతి సూచించారు. ప్రపంచంలోనే
అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా, విభిన్న సంస్కృతులకు నిలయంగా ఉన్న భారతదేశానికి అన్ని స్థాయిలలో సమర్థవంతమైన పరిపాలన వ్యవస్థలు అవసరమని ఆమె పేర్కొన్నారు.
"త్వరలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని దేశం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యాన్ని సాధించే దిశగా మనం పయనిస్తున్నాం. ఈ లక్ష్యాల సాధనలో పీఎస్సీలు ఎంపిక చేసే అధికారుల పాత్ర అత్యంత కీలకం" అని అన్నారు.
ఈ సదస్సులో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, యూజీసీ చైర్మన్ వినీర్ జోషి తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది నిమిత్తం హైదరాబాద్ లో ఉండడం తెలిసిందే.

## కొడాలి నానికి షాక్.. క్రికెట్ బెట్టింగ్‌లో పట్టుబడ్డ ప్రధాన అనుచరుడు

మాజీ మంత్రి, గుడివాడ వైసీపీ నేత కొడాలి నానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆయన ప్రధాన అనుచరుడు, రాజకీయ సలహాదారు అయిన కూనసాని వినోద్‌ను గుడివాడ వన్ టౌన్ పోలీసులు ఈరోజు అరెస్ట్ చేశారు. ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతుండగా వినోద్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆయన వద్ద నుంచి రూ.50 వేల నగదు, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వినోద్ ఎలాంటి అడ్డూ అదుపూ లేకుండా పేకాట శిబిరాలు నిర్వహించినట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక కూడా ఆయన అక్రమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారనే పక్కా సమాచారంతో పోలీసులు
రంగంలోకి దిగారు. ఈ క్రమంలోనే ఆన్‌లైన్ బెట్టింగ్‌లో నిమగ్నమై ఉండగా వినోద్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, వినోద్‌ను విచారిస్తున్నారు. పోలీసుల దర్యాప్తులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. కొడాలి నానికి అత్యంత సన్నిహితుడిగా పేరున్న వినోద్ అరెస్ట్ కావడం స్థానికంగా, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# 9 మంది ఎమ్మెల్యేలతో పవన్ కల్యాణ్ వన్ టు వన్ సమావేశాలు

డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తమ పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశమవుతున్నారు. శుక్రవారం నుంచి ఆయన పార్టీ శాసనసభ్యులతో వన్ టూ వన్ (ముఖాముఖి) భేటీలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ఆయన ప్రధానంగా దృష్టి సారించారు. ఈ సమావేశాల పరంపర మండలి బుద్ధప్రసాద్‌తో మొదలైంది.ఈ సమీక్షల్లో భాగంగా, ప్రతి నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరు, కొనసాగుతున్న ప్రాజెక్టుల వివరాలను పవన్ కల్యాణ్ అడిగి తెలుసుకోనున్నారు. అదేవిధంగా, నియోజకవర్గాల్లో ఇంకా పరిష్కారం కాని సమస్యలు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ వంటి
అంశాలపై ఎమ్మెల్యేలతో చర్చిస్తారు.ఈ రోజు మొత్తం తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో పవన్ కల్యాణ్ సమావేశం కానున్నారు. మండలి బుద్ధ ప్రసాద్ అనంతరం దేవ వరప్రసాద్, లోకం నాగ మాధవి, గిడ్డి సత్యనారాయణ, పంతం నానాజీ, సీహెచ్ వంశీకృష్ణ, నిమ్మక జయకృష్ణ, పంచకర్ల రమేశ్ బాబు, సుందరపు విజయ్ కుమార్ లతో ఆయన ముఖాముఖి భేటీ అవుతారు.

## హర్దీప్ పూరీతో సీఎం చంద్రబాబు భేటీ... నెల్లూరు బీపీసీఎల్ ప్రాజెక్టు శంకుస్థాపనకు ఆహ్వానం

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీతో ఈ సాయంత్రం భేటీ అయ్యారు. నెల్లూరు జిల్లాలో ఏర్పాటు చేయనున్న బీపీసీఎల్ గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ ప్రాజెక్ట్ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కేంద్ర మంత్రిని ఆయన సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ పురోగతిని, దాని ప్రాధాన్యతను ముఖ్యమంత్రి వివరించారు. సుమారు రూ. 96,862 కోట్ల భారీ పెట్టుబడితో రానున్న ఈ ప్రాజెక్ట్, దేశంలోనే అతిపెద్ద సమీకృత ఇంధన ప్రాజెక్టులలో ఒకటిగా నిలవనుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 6,000 ఎకరాల భూమిని కేటాయించడంతో పాటు, పరిశ్రమకు ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలను కూడా అందించిందని చంద్రబాబు పేర్కొన్నారు.ప్రాజెక్టుకు సంబంధించిన పబ్లిక్ హియరింగ్ విజయవంతంగా పూర్తయిందని, పర్యావరణ అనుమతులు కూడా త్వరలోనే రానున్నాయని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రాజెక్ట్ పనులు అన్ని దశల్లో వేగంగా ముందుకు సాగుతున్నాయని వివరించారు. ఈ రిఫైనరీ ఏర్పాటుతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు లభించడంతో పాటు, పారిశ్రామికాభివృద్ధికి, ఆర్థిక వృద్ధికి గణనీయమైన ఊతం లభిస్తుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో నాకు తెలుసు

- మొదటి పేజి తరువాయి

'అలక' అనే ఒక జబ్బు ఉందని, దానిని వీడాలని కార్యకర్తలకు సూచించారు. "ఎమ్మెల్యేపై అలగడం కంటే, ఆయనతో పోరాడాలి. నాలుగు గోడల మధ్య తప్పులను సరిదిద్దాలి" అని హితవు పలికారు. మంగళగిరి, రాజమండ్రి నియోజకవర్గాలు టీడీపీకి కంచుకోటలని, ఇక్కడ పార్టీని ఓడించడం ఎవరి తరమూ కాదని ఆయన స్పష్టం చేశారు.గత వైసీపీ ప్రభుత్వంలో ఆదిరెడ్డి వాసు, ఆయన తండ్రి ఆదిరెడ్డి అప్పారావును అన్యాయంగా జైల్లో పెట్టి వేధించారని లోకేశ్ ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా అప్పటి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీని, నా తల్లిని కూడా అవమానించారు, ఆ విషయాలన్నీ నేను గుర్తుంచుకున్నాను అని తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబును 53 రోజుల పాటు అక్రమంగా జైలులో నిర్బంధించినప్పుడు రాజమండ్రి కార్యకర్తలు తమ కుటుంబానికి అండగా నిలిచారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తల త్యాగాల వల్లే కూటమి 164 స్థానాల్లో చారిత్రక విజయం సాధించిందని కొనియాడారు. ఈ కార్యక్రమం అనంతరం పార్టీ కోసం కష్టపడిన కీలక కార్యకర్తలను లోకేశ్ సత్కరించి, వారి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు.

# వయనాడ్ అడవుల్లో దొరికే మూలికను వాడుతున్నాను

వయనాడ్ అడవులలో లభించే ఒక మూలికను తాను వాడుతున్నానని, దానివల్ల తన అలర్జీ సమస్యలు పూర్తిగా తగ్గిపోయాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, స్పీకర్ ఓం బిర్లా, పలువురు కేంద్ర మంత్రులతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ అన్నారు. డిసెంబర్ 1న ప్రారంభమై 19 రోజుల పాటు సాగిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు వాడీవేడి చర్చలు, విపక్షాల ఆందోళనలతో హోరెత్తాయి. ఈ సమావేశాలు ముగిసిన అనంతరం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఎంపీలకు తేనీటి విందు ఇచ్చారు. ఇందులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, పలువురు అఖిలపక్ష ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రియాంక వయనాడ్ మూలికల గురించి మాట్లాడారు.ఆమె ఇంకా మాట్లాడుతూ, ఏడాదిలో 125 రోజుల పాటు పని కల్పించే వికసిత్ భారత్ గ్యారెంటీ పర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) (వీబీ-జీ రామ్ జీ) బిల్లును గురువారం అర్ధరాత్రి ఆమోదించిన విషయంపై అఖిలపక్ష ఎంపీలు ప్రధానితో చర్చించారు.అర్ధరాత్రి చట్టాన్ని ఆమోదించడం ఆదర్శవంతంగా ఉండదని, కాబట్టి శీతాకాల సమావేశాలను పొడిగించి ఉండాల్సిందని ప్రధానమంత్రితో అన్నారు. అయితే ఈ బిల్లుపై ప్రతిపక్షాలు తరుచూ నిరసనలు చేపట్టడం వల్ల పార్లమెంట్ సమావేశాల్లో అంతరాయాలు ఏర్పడ్డాయని, అరిచి అరిచి వారి గొంతులు అలసిపోవద్దని తాను కోరుకుంటున్నానని మోదీ సరదాగా వ్యాఖ్యానించారు. దీంతో అక్కడున్న వారంతా చిరునవ్వులు చిందించారు.

## క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ

అక్రమ బెట్టింగ్ యాప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో భాగంగా భారత మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్పతో పాటు ప్రముఖ నటుడు సోనూ సూద్, తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి ఆస్తులను అటాచ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం అధికారిక వర్గాలు వెల్లడించాయి.ఈ జాబితాలో నటి నేహా శర్మ, మోడల్ ఊర్వశీ రౌతేలా తల్లి, బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రాల ఆస్తులు కూడా ఉన్నాయి. మనీలాండరింగ్ నిరోధక చట్టం ) కింద ఈడీ తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసింది. జప్తు చేసిన ఆస్తుల్లో యువరాజ్ సింగ్‌కు చెందిన రూ.2.5 కోట్లు, సోనూ సూద్‌కు చెందిన రూ.1 కోటి, మిమీ చక్రవర్తికి చెందిన రూ.59 లక్షలు, నేహా శర్మకు చెందిన రూ.1.26 కోట్లు, రాబిన్ ఊతప్పకు చెందిన రూ.8.26 లక్షలు, ఊర్వశీ రౌతేలా తల్లికి చెందిన రూ.2.02 కోట్ల ఆస్తులు ఉన్నాయి.విదేశాల్లో రిజిస్టర్ అయిన '1xbet' అనే అక్రమ బెట్టింగ్ యాప్ ద్వారా రూ.1000 కోట్లకు పైగా మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈ కేసులో గతంలోనే ఈ సెలబ్రిటీలందరినీ ఈడీ విచారించింది. వారి ఆస్తులను 'అక్రమ సంపాదన'గా (ప్రొసీడ్స్ ఆఫ్ క్రైమ్) పరిగణించి తాజా చర్యలు తీసుకుంది. ఇదే కేసులో గతంలో మాజీ క్రికెటర్లు శిఖర్ ధావన్, సురేశ్ రైనాలకు చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన విషయం తెలిసిందే.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ



శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,డిసెంబర్, 19 :

ఆదివారము జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రోటరీ క్లబ్ సభ్యులు మరియు విద్యా జ్యోతి స్కూల్ విద్యార్థులచే శ్రీకాళహస్తి రోటరీ క్లబ్ నుండి నాలుగు మాడ వీధుల గుండా ర్యాలీ నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పసుపులేటి పార్థసారథి, సెకరెటరీ పి.సుధాకర్ రోటరీ క్లబ్ సభ్యులు వేణుగోపాల్, డాక్టర్ వెంకటరమణ, కంద్రిగ ఉమా, చంద్రప్ప , వెంకట ముని, గురపచెట్టి, సిద్దులయ్య, ప్రమీల, సదానందం, జనార్ధన్, చెంగరెడ్డి, కృష్ణ కుమార్ ,విజయ్ కుమార్, మేఘదీప్, శ్యామ్, మరియు ఇతర సభ్యులు విద్యా జ్యోతి కరస్పాండెంట్ సి ప్రవీణ్ కుమార్ రెడ్డి మరియు సిబ్బంది కృష్ణ, షబ్బీర్ , శ్రీకాళహస్తి డి.ఎస్.పి మరియు వన్ టౌన్ సిఐ ఎస్ఐ ఎన్ వెంకటసుబ్బ రెడ్డి పై అందరి సహకారంతో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ దిగ్విజయం చేయడం జరిగింది.

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
శ్రీ పొట్టి శ్రీరాములు
తిరుపతి । నెల్లూరు । చిత్తూరు

# ప్రజల గుండెల నుంచి మహాత్మా గాంధీ చేరపలేరు

శ్రీకాళహస్తి,పెన్ పవర్, డిసెంబర్,19 శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(మనరేగ్స్) నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించిన నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణం నందు గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నల్ల రిబ్బన్లు కట్టుకొని జిల్లా డిసిసి అధ్యక్షులు బాల గురవం సారథ్యంలో నిరసన తెలియజేసిన కాంగ్రెస్ నేతడి సి సి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ నేడు సమాజంలో ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నటువంటి మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ భారతదేశ స్వాతంత్ర్యం కోసం సర్వం ధారపోసిన మహనీయుడు గాంధీ ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల మహానేత గాంధీ రాబోవు రోజుల్లో దేశ కరెన్సీ నందు కూడా గాంధీ బొమ్మను తీసివేస్తారేమోనని సందేహం వ్యక్తం చేశారు.తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ భారతదేశ జాతిపిత

ప్రపంచ దేశాలకు అహింసా శాంతి సందేశాలను తెలియజేసిన, దార్శినికుడు భారతదేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలల తెలిసే విధంగా చేసినా గొప్ప వ్యకిభారతదేశానికి స్వాతంత్రం వచ్చేవరకు అలుపెరగని పోరాటం చేసి స్వాతంత్ర్య తీసుకువచ్చినటువంటి మహనీయుడు, జాతిపితగా ప్రతి ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయినటువంటి మహానేత గాంధీ అవమానపరుస్తూ నేడు పార్లమెంట్లో బిల్లును ప్రవేశ పెట్టడం యావత్ భారత దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీయటమే లక్ష్యంగా నేటి ప్రభుత్వాల చర్యలు ఉన్నాయని ప్రజలు ముక్తకంఠంతో ఖండిస్తున్నారని వారు తెలిపారుఈ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, రేణిగుంట మండల యువజన అధ్యక్షులు ఆసిఫ్, నాగరాజు, అల్లావుద్దీన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు



# సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్.,**

తిరుపతి/ పెన్ పవర్/డిసెంబర్ 19క్రిస్మస్, నూతన సంవత్సర పండుగల నేపథ్యంలో "క్రిస్మస్ గిఫ్ట్", "న్యూ ఇయర్ గిఫ్ట్" పేరుతో లింక్‌లను పంపిస్తూ సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసే అవకాశాలు ఉన్నాయని తిరుపతి జిల్లా పోలీస్ అధికారి శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ గారు జిల్లా ప్రజలను హెచ్చరించారు. అటువంటి లింక్‌లను క్లిక్ చేసినట్లయితే బ్యాంక్ ఖాతాల్లోని నగదు పూర్తిగా మాయం అయ్యే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారుఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, పండుగ సీజన్ ప్రారంభమైన వెంటనే ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్‌ఫారమ్‌లలో ఆకర్షణీయమైన ఆఫర్లు కనిపిస్తాయని, అదే అవకాశంగా తీసుకుని సైబర్ నేరగాళ్లు ఫేస్‌బుక్, వాట్సాప్, ఇమెయిల్ వంటి సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా "క్రిస్మస్ గిఫ్ట్", "న్యూ ఇయర్ గిఫ్ట్" అంటూ నకిలీ లింక్‌లు పంపిస్తున్నారని తెలిపారుచిన్న గిఫ్ట్ కార్డ్ గెలుచుకున్నట్లు లేదా ఆఫర్ క్లెయిమ్ చేసుకోవాలని ప్రలోభపెట్టే విధంగా సందేశాలు పంపుతారని, ఆ లింక్‌లపై క్లిక్ చేసిన వెంటనే మొబైల్ ఫోన్ లేదా బ్యాంక్ ఖాతాకు సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేసి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని జిల్లా ఎస్పీ గారు స్పష్టం చేశారుప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు :అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చిన లింక్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయరాదు. తెలియని లేదా అనుమానాస్పద %ుూాఖ% ఫైళ్లను డౌన్‌లోడ్ చేయరాదు పాన్ కార్డు నంబర్, పాన్ కార్డు ఫోటోలు, బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ తెలియజేయరాద మొబైల్ నంబర్ ఆధారంగ కూడా బ్యాంక్ ఖాతా నుంచి నగదు మాయం అయ్యే ప్రమాదం ఉందని ప్రజలు గుర్తుంచుకోవాలని హెచ్చరించారుసైబర్ నేరానికి గురైనట్లయితే :1. వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి.2. సైబర్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930 కు కాల్ చేయాలి3. లేదా %ఱషఱ.ఎఎవతీఎతీఱఎవ.స్త్రశీఇ.ఱఅ% వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలిపండుగ సీజన్‌లో ప్రజలు అప్రమత్తంగా ఉండి, సైబర్ నేరగాళ్ల మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు



వాహనదారులు

## హెల్మెట్లు తప్పనిసరి ధరించాలి

**ఎస్ ఐ కె.నాగరాజు..**



పెళ్లకూరు, పెన్ పవర్, డిసెంబర్ 19:పెళ్లకూరు మండలంలోని వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని పెళ్లకూరు సబ్ ఇన్స్పెక్టర్ కె. నాగరాజు వాహనదారులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని చెంబేడు క్రాస్ రోడ్ వద్ద సమీపంలో వాహనదారులతో ఎస్ఐ కె. నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల నిబంధనల ప్రకారం వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, పెట్రోల్ బంకు వద్ద డీజిల్, పెట్రోల్ వాహనదారులకు హెల్మెట్లు ఉంటేనే ఆయిల్ పోస్తారు అని సూచించారు. హెల్మెట్ల లేని వాహనదారులకు చలానా వేయడం జరుగుతుందని హెచ్చరించారు, బైకు 1035 రూపాయలు చలానా వేస్తామన్నారు, లైసెన్స్ లేని వాహనాలు తిరిగితే వాహనాలను సీజ్ చేస్తామని ఎస్ ఐ కె.నాగరాజు వాహనదారులకు సూచించారు.

# గురువుతో ఎవ్వరూ సరితూగలేరు!

**-బిసి విభాగం,తెలుగుదేశం పార్టీ**

శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,డిసెంబర్,19 :ఎప్పటికీ తరిగి పోని,దోపిడీకి గురికాని ఆస్తి చదువు అని, అటువంటి చదువును మనకు అందించేది గురువు మాత్రమే అని, అంతటి గురువుకు సరితూగగలిగిన వారు సమాజంలో ఎవ్వరూ లేరని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం నాయకులు పేర్కొన్నారతెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, బిసి విభాగం సీనియర్ నాయకుడు రెడ్డివారి గురవారెడ్డి ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా నియమించిన సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆయనకు దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం...పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన భారతరత్న డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాన్ని గురవారెడ్డి చేతులమీదుగా స్థానిక శ్రీ సరస్వతీ బాయి పురపాలక ఉన్నత పాఠశాల యొక్క ప్రధానోపాధ్యాయులు బృంద కి బహూకరించారగురువులకే గురువు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయ సాధనకు కృషి చేద్దామని,నారా చంద్రబాబునాయుడు ఆలోచనల మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచి, ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ద్వారా ప్రపంచంలో మన రాష్ట్రానికి ఉన్నత విద్యా ప్రమాణాలు కలిగిన రాష్ట్రంగా గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని తెలిపారఎన్డీయే కూటమి జూన్ 2024లో అధికార పగ్గాలు స్వీకరించిన తర్వాత, %ఱుాజ% ద్వారా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని ఎన్నికలలో ఇచ్చిన హామీని నిజం చేస్తూ, ఉపాధ్యాయ నియామక ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారుడీఎస్సీ ఎట్టి పరిస్థితుల్లో జరగకూడదనే కుట్రతో కొందరు 150కిపైగా కేసులు వేయించిన వైసిపి కుటిల బుద్ధిని ఎప్పటికప్పుడు గమనిస్తూ, అధికారులు న్యాయ సలహాలు తీసుకుంటూ ఎటువంటి లీగల్ సమస్యలు రాకుండా చూసుకున్నారని, 150 కేసులను న్యాయపరంగా ఎదుర్కొంటూనే 33.3% మహిళా కోటాతో పాటు, %ాజ/ాు/దీజ, ౖాఔదీణ%, మాజీ సైనికులు %ఽ% క్రీడాకారులకు రిజర్వేషన్లు (421 పోస్టులు) కల్పించి, 150 రోజుల్లో డీఎస్సీ విజయవంతంగా నిర్వహించి, సుమారుగా 16 వేల పోస్టులు ఒకేసారి భర్తీ చేయడం మరో రికార్డని కొనియాడారు. ఇది ఆంధ్రప్రదేశ్ అంతటా అభ్యాస ఫలితాలకు నిజమైన ప్రోత్సాహం అందిస్తుందని పేర్కొన్నారదేశభవితను తరగతి గది నుంచే మార్చాలన్న చంద్రబాబు




ఆశయం మేరకు పాఠశాలలను పవిత్రమైన దేవాలయాలుగా తీర్చిదిద్ది,విలువలతో కూడిన గుణాత్మక విద్యను అందించడం ద్వారా ఉన్నతమైన ప్రమాణాలు కలిగిన సమాజాన్ని నెలకొల్పాలని చేస్తున్న యజ్ఞంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు అవుదాం అని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి,వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి పురపాలక సంఘం 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ డా.నివేదిత మోరె, క్లస్టర్ ఇన్‌ఛార్జి పేట బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ,శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,తిరుపతి పార్లమెంటు నాయకులు మునెయ్య,వెంకటేశ్వర్లు, సంజాకుల మురళీకృష్ణ,మణి, శేషు,రమేష్, కృష్ణమూర్తి,భాస్కర్,సులేమాన్,చందు, మురళీ నాయుడు,గాజుల భగత్,వర్మ తదితరులు పాల్గొన్నారు

## రైతు సేవాకేంద్రాన్ని తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి



పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 19,పట్టణ వ్యవసాయ కార్యాలయ పరిధిలోని పలమనేరు అర్బన్ (ఆర్.ఎస్.ఎ)రైతుసేవా కేంద్రాన్ని శుక్రవారం మెప్మా పీడీ,అర్బన్ ప్రత్యేక అధికారి రవీంద్ర పరిశీలించారు.రైతు సేవాకేంద్రం పనితీరును పరిశీలించి ఆర్.ఎస్.కె నిర్వహణ రిజిస్టర్లు,డిస్లే చేయబడిన బ్యానర్లను పరిశీలించారు.ఆ తరువాత రైతులతో మాట్లాడుతూ.. రైతులు సాగు చేసిన పంటలు గురించి తెలుసుకొని వాటి సాగు ఖర్చులు, ఆదాయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంటల సాగులో మెళుకువలు,ప్రకృతి వ్యవసాయం వలన లాభాలు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి సంధ్య,ఆర్.ఎస్.కె.ఇంచార్జి ఏ.ఈ.ఓ.కుమార్ నాయుడు,పట్టణ మెప్మా సి.ఎమ్.ఎమ్.బాబా మరియు రైతులు పాల్గొన్నారు.

## జానపద గేయాలు ప్రజలకు వినోదాన్ని విజ్ఞానాన్ని అందిస్తాయి

**పల్లం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల ఆనంద్**



శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,డిసెంబర్, 19 :ఏర్పేడు మండలం జిల్లా పల్లం జిల్లా పరిషత్ త్ ఉన్నత పాఠశాలలో మన సంస్కృతి కళసంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు జానపద గేయాలు సంక్రాంతి సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో జరిగే జానపద గేయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల ఆనంద్ మాట్లాడుతూ ప్రాచీన సంస్కృతి జానపద గేయాలు సంక్రాంతి పల్లెల్లో వెలుగును తెస్తాయని,మన సంస్కృతి గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు చదువుతోపాటు గ్రామీణ ప్రాంతాల మన సంస్కృతి మరిచిపోకుండా చైతన్య పరుస్తున్నారని,మన సంస్కృతి కళా స్వచ్ఛంద సేవ సంస్థ వారిని అభినందించారు. మన సంస్కృతి కళా సంస్థ ప్రధాన కార్యదర్శి కలకట రెడ్డీప్ప జానపద గేయాలు సంక్రాతి పండగల విశిష్ట ను తెలిపే పాటలు పాడి విద్యార్థులను చైతన్యపరిచారు .ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికులపై లాటీ చార్జిని ఖండిస్తూ నిరసన.




కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) డిసెంబర్ 19:నెల్లూరులో మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న కార్మికులపై గురువారం పోలీసులు లాటి చార్జ్ జరిపి కార్మికులను భయాందోళనకు గురిచేసి అక్రమ అరెస్టు లను ఖండిస్తూ శుక్రవారం పట్టణంలోని కార్మికులు మస్టర్ పాయింట్ వద్ద నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు ఉపాధ్యక్షుడు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన సమస్యలు 60 సంవత్సరాల పేరుతో నిర్దాక్షిణ్యంగా తొలగించిన కార్మికుల కుటుంబాలలో ఒకరికీ ఉద్యోగం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, సమ్మె కాలంలో వేతనాలు చెల్లించాలని, అంతేకాకుండా సమ్మె కాలంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని నెల్లూరు నగరంలో మున్సిపల్ కార్మికులు 45 రోజులుగా శాంతియుతంగా ఆందోళన కొనసాగిస్తూ మా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ప్రజా ప్రతినిధులను కోరుతుంటే అమానుషంగా కార్మికులు, సిఐటియు నాయకులు పై పోలీసులు చార్జ్ జరిపి అక్రమంగా అరెస్టులు చేయడం దుర్మార్గమైన చర్య అని కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరుతున్నప్పటికీ సమస్యలను పరిష్కరించకుండా పోలీసుల చేత లాఠీ చార్జీలతో కార్మికులను భయభ్రాంతులకు గురి చేయడం ఆశ్చర్యకరమైన విషయమని అన్నారు. కార్మికులను భయాందోళనకు గురిచేసి సమస్యలను పక్కదారి పట్టించాలని అధికారులు ప్రభుత్వం చూడడం మంచిది కాదని ఇలాంటి చర్యలను ప్రభుత్వం మానుకోవాలని పునరావృతం కాకుండా చూడాలని కార్మికుల న్యాయమైన సమస్యలను ఇప్పటికైనా పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.కృష్ణయ్య యూనియన్ నాయకులు జె. బాబు, వై క్రాంతి కుమార్, ఒంగోలు రమేష్, తురక సీనయ్య ఎస్.కె చాన్ వాజ్ మహిళా నాయకులు పి చిన్నమ్మ, తిరుపతమ్మ తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## పోలియో నిర్మూలన పై అవగాహన ర్యాలీ.




కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ )డిసెంబర్ 19:కావలి రూరల్ మండల పరిధిలోని చలంచర్ల గ్రామంలో శుక్రవారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పోలియో నిర్మూలన పై పాఠశాల విద్యార్థుల తోటి గ్రామంలో అవగాహన ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాను మహేష్ మాట్లాడుతూ డిసెంబర్ 21 ఆదివారం పోలియో దినం సందర్భంగా గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పిస్తూ పోలియో నిర్మూలన పై ర్యాలి నిర్వహిస్తున్నామని తెలిపారు. నిండు జీవితానికి రెండు చుక్కల పోలియో అప్పుడే పుట్టిన బిడ్డల నుండీ 5 సంవత్సరాలు లోపు పిల్లల అందరికి తప్పనిసారిగా పోలియో చుక్కలు వేయంచాలి అని గ్రామ ప్రజలకి అవగాహన కలిగించటం జరిగింది అన్నారు. పిల్లలకి తప్పనిసరిగా పోలియో టీకాలు వేయించి, మన పిల్లల భవిష్యత్తును సురక్షితం చేద్దాప్రతి చిన్నారి కీ పోలియో చుక్కలు వేయిద్దాము చిన్నారులు అందరి కీ ఆరోగ్యకరము అయిన జీవితానికి బాటలు వేద్దము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కామేశ్వరి, ఆశ వర్కర్లు కమల, కామేశ్వరి, సునీత, సంధ్య మరియు చలంచర్ల పాఠశాల ఉపాధ్యాయులు మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు.

### యువతకు పెరుగుతున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలు.






నెల్లూరు :పెన్ పవర్ - డిసెంబర్ 1ముత్తుకూరులోని మత్స్య కళాశాలలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాను సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సర్వేపల్లిలో మూడో జాబ్ మేళా నిర్వహిస్తున్నాం అని మొదట విక్రమ సింహపురి యూనివర్సిటీలో, రెండోది పొదలకూరులో నిర్వహించాం అని ప్రముఖ కంపెనీలు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముందుకు వచ్చాయి అన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ మినిస్టర్ నారా లోకేష్ బాబు సారధ్యంలో రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయి అన్నారగత ప్రభుత్వంలో పరిశ్రమలు రాష్ట్రం నుంచి పారిపోయిన పరిస్థితి...ఇప్పుడు ఇంటర్నేషనల్ కంపెనీలు కూడా ఏపీ వైపు చూస్తున్నాయి అన్నారుముత్తుకూరుకు సమీపంలో క్రిస్ సిటీ రాబోతోంది పరిశ్రమలకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నారు దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన కింద యువతకు ఉపాధి శిక్షణ చేపడుతోంది అని పదో తరగతి పైన విద్యార్హత కలిగిన వారు ఉపాధి శిక్షణ పొందవచ్చు అన్నారు. 2014-19 మధ్య ఎంతో విజయవంతంగా నిర్వహించబడిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లపై వైసీపీ ప్రభుత్వం కక్షకట్టింది స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను మూసివేయడంతో పాటు చంద్రబాబు నాయుడిని జైలుకు పంపడం వంటి దుర్మార్గాలకు పాల్పడింది అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ ఏపీలో పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి అవిజనరీ లీడర్ గా పేరుగాంచిన చంద్రబాబు నాయుడు పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలోనే ముందున్నారు అన్నారు. చంద్రబాబు నాయుడు పని తనాన్ని గుర్తించి ది ఎకనమిక్ టైమ్స్ మీడియా సంస్థ బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ద ఇయర్ గా ఆయనను గౌరవించింది అని తెలిపారు. ఇప్పటి వరకు చాలా కొద్ది మంది ప్రముఖ వ్యక్తులకు మాత్రమే ఈ అవార్డు లభించింది అచంద్రబాబు నాయుడికి ఈ అవార్డు దక్కడంపై తెలుగు ప్రజలందరం గర్వపడుతున్నాంఅన్నారు. ఈ ఘనతను జగన్మోహన్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారు అవైసీపీ ప్రభుత్వంలో పరిశ్రమలను కుప్పకూల్చేసిన వ్యక్తి ఆయన అన్నారుఅమర్ రాజా కంపెనీని తెలంగాణకు, కియా అనుబంధ పరిశ్రమలను కర్ణాటకకు తరిమేశారురాష్ట్రానికి రావాల్సిన లక్షల కోట్ల పెట్టుబడులు జగన్మోహన్ రెడ్డిని చూసి వెనక్కివెళ్లిపోయిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడి కష్టపడే తత్తం, విజనరీతో రాష్ట్రం పూర్వవైభవం దిశగా ముందుకు సాగుతోంది అని తెలిపారు

## చిరుధాన్యాలతో పౌష్టికాహారం తయారుపై శిక్షణ కార్యక్రమం.

**ముఖ్య అతిథిగా పాల్గొన్న పి.డి. వి నాగరాజ కుమారి.**




కావలి :పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్ )డిసెంబర్ 19కావలి పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న మండల మహిళా సమైక్య సమావేశం హాల్లో శుక్రవారం ఏ.పి.ఎం, పివి కృష్ణారావు ఆధ్వర్యంలోమిల్లెట్స్ చిరుధాన్యాలతో పౌష్టికాహారం తయారు చేయడం ఎలా అనే విషయంపై కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు వారి సౌజన్యంతో డిఆర్డిఏ- వెలుగు వారి సమన్వయంతో కావలి, కందుకూరు, ఉదయగిరి, పరిధిలో ఉన్నటువంటి స్వయం సహాయక సంఘం మహిళలకు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెలుగు డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి నాగరాజ కుమారి హాజరై జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వి నాగరాజ కుమారి మాట్లాడుతూ మారుతున్న సమాజం మరియు ఆహారపు అలవాట్లకు అనుగుణంగా చిరుధాన్యాలతో ఆరోగ్యవంతమైన సాంప్రదాయ వంటలే కాకుండా ఆధునిక పద్ధతుల లో అయినటువంటి కేక్స్ , బిస్కెట్స్, పిల్లలు తినే స్నాక్స్ లాంటివి చిరుధాన్యాలతో చేసి ముఖ్యంగా మహిళలు చిన్నపిల్లలు మరియు కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి అనేది కాకుండా కమర్షియల్ గా వ్యాపార పరంగా కూడా బల్క్ గా చేసే అవకాశం అండ్ మార్కెటింగ్ అవకాశాలు ఏ విధంగా ఉన్నాయి అనే విషయాల గురించి నేర్చుకోవాల్సిందిగా సూచించారు. తద్వారా మీకు అవసరమైన ఫైనాన్షియల్ సపోర్టుని స్వయం సహాయక సంఘాల ద్వారా అందజేస్తామని ఇలా తయారు చేసే పదార్థాలకి మిషనరీ కొనుగోలు చేసినట్లయితే వాళ్లకి పీఎం ఎఫ్ ఎం ఈ కింద సబ్సిడీ రుణాలు కూడా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఇవ్వడానికి చాలా ముందుకు వస్తున్నాయి తెలిపారు. కాబట్టి దీన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా శిక్షణ కార్యక్రమానికి వచ్చిన సంఘ సభ్యులకు నిర్దేశం చేయడం జరిగింది. అనంతరం లైవ్లీహుడ్ డిపిఎం మధుసూదన్ మాట్లాడుతూ చుట్టుపక్క మండలాలతో పోల్చినప్పుడు కావలికి సంబంధించిన సంఘ సభ్యులు చాలా యాక్టివ్ గా ఉంటారని కేవలం లోన్లు తీసుకొని నిత్య అవసరాలకే కాకుండా ఇటువంటి జీవనోపాదుల మీద వెచ్చించి నట్లయితే కుటుంబ ఆదాయాలు పెరిగి కుటుంబ సభ్యుల ఆరోగ్యం కూడా బాగుంటుంది%ఁ% సుస్థిరత స్థాయికి చేరుకుంటారు కాబట్టి దీన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. అలాగే కావలి ఎంపీడీవో పి.రహీం హాజరై మహిళలకే ఆరోగ్యము మరియు ఆర్థికపరమైన విషయాలను సమన్వయం చేసుకోగల శక్తి ఉంటుంది. కాబట్టి ఈ ట్రైనింగ్ మీకు ఎంతో ఉపయోగమని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా నుంచి లైవ్లిహుడ్ ఏపీఎం నాగేంద్ర ప్రసాద్, మండల సమాఖ్య అధ్యక్షురాలు తెరిసా కమ్యూనిటీ కోఆర్డినేటర్లు ఎస్కే రసుల్, బి.ప్రసాద్, ఎస్ చిరంజీవి, ఎస్.శివయ్య, ఎన్.మాల్యాద్రి ఆకౌంటెంట్ ఎస్.నిర్మల మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు

# హజ్ యాత్రికులకు శుభవార్త

### విజయవాడ నుంచి వెళ్లే హాజీలకు రూ.లక్ష ఆర్థిక సాయం



శ్రీకాళహస్తి ,పెన్ పవర్, డిసెంబర్ 19 :విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి పవిత్రమైన మక్కా హజ్ యాత్ర కు వెళ్లే ప్రయాణికులకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అందచేస్తున్న ఆర్థిక చేయూతను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ కోరారు. గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి హజ్ కు వెళ్లే వారందరికీ రూ. లక్ష ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని,ఆదాయంతో నిమిత్తం లేకుండా విజయవాడ ఎంబార్కేషన్ నుంచి వెళ్లే యాత్రికులందరికీ మైనారిటీ సంక్షేమ శాఖ రూ.లక్ష సాయం అందిస్తుందన్నారు. ఇతర రాష్ట్రాల ఎంబార్కేషన్ కేంద్రాల నుండి వెళ్లే యాత్రికుల విమాన చార్జీల కంటే ఎక్కువ మొత్తం విజయవాడ నుంచి వెళ్లే వారిపై పడుతున్న భారం తగ్గించేందుకు రూ. లక్ష ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. గన్నవరం విమానాశ్రయం పరిసర జిల్లాల యాత్రికుల సౌకర్యార్థం, ఏపీ రాజధానిగా అమరావతి ప్రాముఖ్యతను మరింత పెంచేందుకు, విజయవాడ నుండి హజ్ కి వెళ్లే యాత్రికులందరికీ ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తుందని పేర్కొన్నారు.రాష్ట్రం నుండి హజ్ కి వెళ్లే వారంతా విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని ఎంచుకుని కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంను సద్వినియోగం చేసుకోవాలని,శ్రీకాళహస్తి లో కూడా ముస్లిం హాజీలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ,పిలుపునిచ్చారు

## ఇంచార్జ్ మేయర్ కు అభినందనలు తెలిపిన కిషోర్.



నెల్లూరు :పెన్ పవర్ - డిసెంబర్ 19:పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ ఇంచార్జ్ మేయర్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుక్రవారం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా క్షేత్రం లో నిరంతరం అందుబాటులో ఉండే ప్రజల మనిషిరాజకీయంలో ఎటువంటి కష్టాన్నైనా ఎదుర్కోగలిగిన సమర్థుడు నమ్మిన పక్షాన్ని గెలిపించడంలో వెనుదురుగని వీరుడు రూప్ కుమార్ యాదవ్ ఇన్చార్జి మేయర్ గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ప్రజల ప్రతి అవసరాన్ని సకాలంలో తీరుస్తున్న కూటమి ప్రభుత్వంలో మరింత అభివృద్ధి,సంక్షేమం కార్పొరేషన్ ప్రజలకి అందించాలని కోరుకుంటూ వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, పట్టణ కార్యదర్శి హేమచంద్రయాదవ్, డివిజన్ నుంచి నాయకులు నరహరి,వర్షన్,సుధాకర్‌నరహరి,కృష్ణమోహన్ రెడ్డి, అశోక్, శరవణ, మౌనేష్, దావూద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలసిన బైరెడ్డిపల్లి,పెద్దపంజాణి ఎస్ఐలు



పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 19,: నియోజకవర్గ శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని బైరెడ్డిపల్లి మరియు పెద్దపంజాణి ఎస్సైలు శుక్రవారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు. ఇటీవల కాలంలో కొత్త ఎస్ఐలుగా పోస్టింగ్ పొంది చిత్తూరు తాలూకా ట్రైని ఎస్ఐగా పనిచేసి బైరెడ్డిపల్లి ఎస్ఐగా విధుల్లో చేరినచందనప్రియా మరియు పెద్దపంజాణిలో ట్రైని ఎస్ఐగా పని చేస్తూ అక్కడే ఎస్ఐగా పని చేస్తున్న మారప్పలు ఎమ్మెల్యేను కలసి పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు

## మైక్రో ఫైనాన్స్ పై ప్రజలకు అవగాహన



నెల్లూరు :పెన్ పవర్ - డిసెంబర్ 19సౌత్ ఇండియా ఫిన్వెస్ట్ యాక్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని ఆత్మకూరు బస్టాండు వద్ద ఉన్న సీసీ రత్నం కన్వెన్షన్ హాల్లో మైక్రో ఫైనాన్స్ పై ఎంఫిన్ ఉపాధ్యక్షులు పి ఎం కమలేష్ ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో లోన్లు ఇస్తామని అనేకమంది ప్రజలను నమ్మించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని వాటి బారి నుండి ప్రజలు మోసపోకుండా ఉండేందుకు ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మైక్రో ఫైనాన్స్ ద్వారా ఇచ్చే ప్రతి రూపాయి ఆర్బిఐ మార్గదర్శకాలు ప్రకారం ఉంటుందని ప్రజలు తమ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకునేందుకు మైక్రో ఫైనాన్స్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. మైక్రో ఫైనాన్స్ ద్వారా తీసుకునే ప్రతి ఒక్క రూపాయి సద్వినియోగం చేస్తూ వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకోవాలని ఆయన కోరారు. మైక్రో ఫైనాన్స్ కు సంబంధించి ఏదైనా అవకతవకలు జరుగుతున్నాయని అనిపిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 18001021080 కు ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. అనధికారిక రుణదాతల నుండి దూరంగా ఉండాలని రుణమాఫీ చేస్తామని చెప్పే తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని కేవైసీ పత్రాలను భద్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఎవరికైనా తమ యొక్క వ్యక్తిగత వివరాలను ఎవరికి ఇవ్వకూడదని, మీకు తప్ప ఏ ఇతర వ్యక్తులకి రుణాలు ఇప్పించటం లేదా తీసుకోవటం వంటివి చేయకూడదని తద్వారా వచ్చే సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు. ఎవరైనా సైబర్ మోసాల భార్యల పడ్డారని అనుమానం వస్తే వెబ్సైట్లో కానీ 1930 నెంబర్ కి గాని ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా సైబర్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఫెడరల్ బ్యాంక్ మైక్రో అండ్ రూరల్ బ్యాంకు డెవలప్మెంట్ అధికారులు మంజునాథన్, రవితేజ, సౌత్ ఇండియా ఫిన్ వెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఏపీ, తెలంగాణ హెడ్ ఈ నవీన్, సౌత్ ఇండియా ఫిన్ వెస్ట్ నెల్లూరు క్లస్టర్ మేనేజర్ ఎం.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నా

## గర్వించదగ్గ గొప్ప స్వాతంత్ర్య సమరయోధులు షాహిద్ అష్ఫాక్ ఉల్లాఖాన్



పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 19,భారతదేశం గర్వించదగ్గ గొప్ప స్వాతంత్ర్య సమరయోధులు షాహిద్ అష్ఫాక్ ఉల్లాఖాన్ అని బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ శరవణ కుమార్ అన్నారు.శుక్రవారం స్వాతంత్ర సమరయోధులుషాహిద్ అష్ఫాక్ ఉల్లాఖాన్ వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ మైనార్టీమోర్చా జిల్లా అధ్యక్షులు సయ్యద్ ముబారక్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ కళాశాల,మరియు ఉర్దూ పాఠశాల నందు ఆయన చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన జీవిత చరిత్రను,అలాగే దేశం కోసం చేసిన త్యాగాన్ని, స్వాతంత్ర పోరాట విధానాన్ని విద్యార్థులకు వివరించారు.ప్రతి విద్యార్థి దేశభక్తి కలిగి దేశం కోసం పనిచేయాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఉపాధ్యాయులు ఆయన జీవిత చరిత్రను విద్యార్థులకు తెలిపారు.ఇందులో పార్టీపట్టణ అధ్యక్షులు వంశీబాలాజీ,నాయకులు శ్రీరాములయ్య తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపొందిన ఉపాధ్యాయులకు బహుమతులు



పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 19,:లీఫ్ టీచర్స్ గేమ్స్ లో భాగంగా పలమనేరు డివిజనల్ లెవల్ పురుషుల క్రికెట్,స్త్రీల త్రోబాల్ క్రీడలను మండల విద్యాశాఖాధికారులు,వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలోనిర్వహించారు.ఇందులో పురుషుల క్రికెట్ నందు పెద్దపంజాని మొదటి బహుమతి, పుంగనూరు ద్వితీయ బహుమతి,స్త్రీలు త్రోబాల్ నందు పెద్దపంజాని మొదటి బహుమతి, వి.కోట ద్వితీయ బహుమతి కైవసం చేసుకున్నారు. కాగా క్రీడల్లో గెలుపొందిన ఉపాధ్యాయులకు విద్యా శాఖాధికారులు లీలారాణి, సోమసుందరం బహుమతులు అందించారు.మొదటి బహుమతులు పొందిన విజేతలకు ఈనెల 22వ తేదీ చిత్తూరు మోసానిక్ గ్రౌండ్స్ నందు నిర్వహించే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాలని అధికారులు సూచించారు.క్రీడల నిర్వహణ కె.పి.ప్రకాష్ మరియు వ్యాయామ ఉపాధ్యాయుల సహకారంతో నిర్వహించారు.

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక ప్రశ్నించడం మన హక్కు

గుంటూరు । బాపట్ల । పల్నాడు


## కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న గుంటూరు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ.



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 19ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతి సచివాలయంలో జరిగిన 5వ కలెక్టర్ల సదస్సులో గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పాల్గొన్నారప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంతో పాటు, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారసుపరిపాలన అందించడంలో జిల్లా యంత్రాంగం మరియు పోలీసు శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అభివృద్ధి పనుల పురోగతి, ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా పనిచేయాలని ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు.

# నరసరావుపేట మున్సిపాలిటీ లో భారీ కుంబకోణం

### కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే మెప్మా లో వెలుగు చూసిన భారీ కుంభకోణం

### ఈ కుంభకోణంలో ఐదున్నర కోట్ల రూపాయలు ఎమ్మెల్యే ముట్టాయి



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 19: పల్నాడు జిల్లా నరసరావుపేట లో డ్వాక్రా గ్రూపుల రుణాలకు సంబంధించి జరిగిన రూ. 20 కోట్ల రూపాయల కుంభకోణానికి సంబంధించి ఫిర్యాదును పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని డిఆర్ఓ కి అందజేసిన పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. అనంతరం మీడియాతో మాట్లాడుతూ...నరసరావుపేట మున్సిపాలిటీలోని డ్వాక్రా గ్రూపులలో జరిగిన అవినీతి గురించి మీడియా ముందు మాట్లాడటానికి రావడం జరిగిందని, ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే నరసరావుపేట మున్సిపాలిటీలో మెప్మా అధికారుల ప్రోద్బలంతో దాదాపు 140 ఫేక్ డ్వాక్రా గ్రూపులు సృష్టించి, దాదాపు రూ. 20 కోట్ల మేర కుంభకోణం చేయడం జరిగిందని ,గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేసి సస్పెండ్ అయ్యి ఇక్కడికి వచ్చిన డ్వాక్రా సీఎంఎం మరియు డ్వాక్రా గ్రూపుల సీసీ ఇరువురు కలిసి తెలుగుదేశం పార్టీ నాయకుల ప్రమేయంతో ఈ భారీ కుంభకోణానికి పాల్పడ్డారని, సీఎంఎం అధికారి గతంలో నల్లపాడు లో పనిచేసి అక్కడ ఒక పెద్ద కుంభకోణం లో ఇరుక్కొని సస్పెండ్ చేయబడడం జరిగిందని, ఈవిడ పేరు మీద ఎఫ్ఆర్ కూడా నమోదు కావడం జరిగిందని, ఈ కేసు కు సంబంధించి సీనియర్ సివిల్ జడ్జి గుంటూరు వారి కోర్టు నందు వాయిదాలు కూడా జరుగుతున్నాయన్నారు. అవినీతి ఆరోపణలలో ఇరుక్కుని సస్పెండ్ అయిన అధికారిని, నరసరావుపేట శాసనసభ్యులు మరియు అయన ముఖ్య అనుచరుడు, ఈమెను ప్రత్యేకంగా ఇక్కడికి తీసుకొచ్చి పోస్టింగ్ ఇప్పించడం జరిగిందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ లో సస్పెండ్ అయిన అధికారిని నరసరావుపేట తీసుకువచ్చి ఈ కోట్ల రూపాయల కుంభకోణానికి కారకులయ్యారని పేర్కొన్నారు. ఈ సీఎంఎం మరియు డ్వాక్రా గ్రూపులో సిసిగా పనిచేస్తున్న ఇద్దరు కలిసి డ్వాక్రా గ్రూపు లీడర్లు, ఆర్పీలతో కుమ్మక్కై సుమారు 140 ఫేక్ డ్వాక్రా గ్రూపులు తయారుచేసి ఈ కుంభకోణానికి పాల్పడ్డారని, ఈ 140 డ్వాక్రా గ్రూపులకు బ్యాంకుల వద్ద నుంచి సుమారు ఒక్కొక్క గ్రూప్ కు రూ. 15 నుంచి రూ. 20 లక్షల రూపాయలు ఇప్పించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి ఐదు లక్షల రూపాయలు ఒక్కొక్క డ్వాక్రా గ్రూపు వద్ద నుంచి కలెక్ట్ చేశారన్నారు. ఈ కలెక్ట్ చేసిన డబ్బులలో 50 శాతం ఎమ్మెల్యే కు మిగతా 50 శాతం అందరూ పంచుకున్నారన్నారు. ఈ కుంభకోణాన్ని వెలికి తీస్తే ఇంకా అదనంగా చాలా గ్రూపులు ఉండే అవకాశం కూడా ఉందని అనుమానం వ్యక్తం చేశారు. నవంబర్ 20వ తారీఖున కలెక్టర్ కి ఒక డ్వాక్రా గ్రూప్ సభ్యురాలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా చేసుకుని కలెక్టర్ ప్రాథమికంగా విచారణ జరిపితే ఈ స్కాం బయటపడిందని పేర్కొన్నారు. ఈ కుంభకోణం వివరాలు కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి గారికి తెలియజేయడం జరిగిందని ఈ స్కాం అతి తక్కువ కాలంలో బయట పెట్టినందుకు కలెక్టర్ ని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. కలెక్టర్ సదరు డ్వాక్రా సభ్యురాలు ఇచ్చిన ఫిర్యాదు పై వెంటనే స్పందించడం వల్ల ఇంకా ఎన్నో కోట్ల రూపాయల కుంభకోణం జరగకుండా ఆగటం జరిగిందని, లేనిపక్షంలో ఇంకా ఎన్ని కోట్ల రూపాయలు చేతులు మారేవో అర్థంకాని పరిస్థితి అని అన్నారు. ఈ కుంభకోణం కేవలం ఎమ్మెల్యే అతని అనుచరుడు ఇద్దరు కలిసి చేసిందని, ఈ కుంభకోణానికి సంబంధించి డబ్బు ఎవరెవరికి ఎంతెంత చేరింది అనేదానికి సంబంధించి ఆడియోలు, వీడియోలు కూడా ఉన్నాయని, వీటన్నిటిని కలెక్ట్ చేసి అతి త్వరలో కలెక్టర్ కి అందజేయడం జరుగుతుందన్నారు. కలెక్టర్ ఈ కుంభకోణం పై పూర్తి విచారణ చేసి ఈ కుంభకోణంలో ఎవరెవరు అధికారులు మరియు పాత్రధారులు ఉన్నారో వారందరినీ అరెస్టు చేయాలని కోరారు. ఇందులో పాత్ర వున్నా అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమేండ్ చేసారు. సరియైన పరిశీలన చేయకుండా ఎటువంటి హామీ లేకుండా కేవలం ఆధార్ కార్డుల మీద రుణాలు విచారణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేకించి రెండు బ్యాంకుల్లో ఈ కుంభకోణం అత్యధికంగా జరిగిందని, కాబట్టి రెండు బ్యాంకుల్లో అధికారుల మీద సమగ్ర విచారణ జరపాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు

## శుక్రవారం ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించిన.. ఎమ్మెల్యే గళ్ళా మాధవి..



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 19.:గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి నిర్వహించారు. ప్రజల సమస్యలు, వారి అర్జీల స్వీకరణ, సత్వర పరిష్కారం ఇవన్నీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న గ్రీవెన్స్ డేలో భాగమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ప్రజల అర్జీలు స్వీకరించి, సంబంధిత శాఖలకు అనుసంధానం చేసి, వారికి తక్షణ ఉపశమనం కలిగించేందుకు అన్ని ప్రజా ప్రతినిధులు కృషి చేస్తున్నారని చెప్పారు. నియోజకవర్గంలో ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తూ, సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు ఫాలో అప్ చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

### అన్నక్యాంటీన్లల్లో ఫిర్యాదులు, అభిప్రాయాలు తెలిపే రిజిస్టర్ ని అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలి..




పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 19.

శుక్రవారం అమరావతి రోడ్ లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లలో అందించే ఆహారంపై ప్రజల అభిప్రాయలను తెలియచేయడానికి రిజిస్టర్ లు అందుబాటులో ఉంచాలన్నారు. క్యాంటీన్లలో ఆహార సరఫరాకై నిర్దేశిత సమయపాలన పాటించాలన్నారు. ఆహారం అందించే పాత్రలు, ప్లేట్ లు శుభ్రంగా ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. ప్రధానంగా ఆహార సరఫరా అనంతరం ప్రాంగణం శుభ్రం చేయాలని ఆదేశించారు.

## స్టేట్ మాస్టర్ అథ్లెటిక్స్‌లో గుంటూరు నగరానికి గర్వకారణంగా లామ్ నవమి.

### రెండు బంగారు, ఒక వెండి పతకాలతో ఘన విజయం..



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 19బాపట్ల పట్టణంలోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో నిర్వహించిన స్టేట్ మాస్టర్ అథ్లెటిక్ స్పోర్ట్స్ ఈవెంట్లో గుంటూరు నగరానికి చెందిన యువ అథ్లెట్ లాం నవమి అద్భుత ప్రదర్శనతో పతకాల పంట పండించారు. ఈ పోటీల్లో ఆమె లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్ విభాగాల్లో రెండు బంగారు పతకాలు సాధించడంతో పాటు మరో విభాగంలో రెండో స్థానం సాధించి ఒక వెండి పతకం కైవసం చేసుకున్నారరాష్ట్రస్థాయి పోటీల్లో ఇంత గొప్ప విజయాన్ని సాధించిన సందర్భంగా గుంటూరు నగరంలోని ఆమె నివాసం వద్ద లాం వమిని కుటుంబ సభ్యులు, క్రీడాభిమానులు, స్థానికులు ఘనంగా సత్కరించారు. పూలమాలలు వేసి శాలువాలతో సన్మానిస్తూ అభినందనలు తెలిపారుఈ సందర్భంగా లాం నవమి మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పతకాల పంట సాధించడం తనకు ఎంతో గర్వకారణమని తెలిపారు. నిరంతర సాధన, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం వల్లే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో భారతదేశాన్ని ప్రతినిధ్యం వహిస్తూ అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించడమే తన పరమ లక్ష్యమని ఆమె ధృఢసంకల్పంతో వెల్లడించాగుంటూరు నగరానికి చెందిన యువ క్రీడాకారిణి సాధించిన ఈ ఘన విజయం ఇతర క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

### జిల్లా ప్రజా పరిషత్, పంచాయితీ

## రాజ్ ఇంజనీరింగ్ వారి ఆధ్వర్యంలో 18 వ గ్రాండ్ క్రిస్టమస్ వేడుకలు...



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 19.:ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్. కత్తెర హెనీ క్రిస్టినా సురేష్ కుమార్.ఈ కార్యక్రమంలో రెవ. న్యూటన్ నెమలికంటి , సందేశం అందించారు. అనంతరం చైర్ పర్సన్ క్రిస్టినా కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ క్రైస్తవం అనేది 'మతం' కాదు, 'జీవన విధానం' అని. ఏ వ్యక్తి అయితే అవధులు లేని ప్రేమని చూపిస్తూ ప్రతీకారం, ఈర్ష్య, అసూయ, ద్వేషం లాంటివి మరచిపోతాడో అతడే నిజమైన క్రైస్తవుడు. మనలోని ఆత్మీయ తృష్ణ చల్లారేంత వరకూ, క్రీస్తు మన హృదయంలో జన్మించేంత వరకూ మనం ఆయన కోసం ఎదురు చూడాలి. ఎప్పుడైతే ఆయన మన హృదయాల్లో జన్మించడం వలన నిజమైన శాంతి నెలకొంటుందో, అప్పుడు మనకిక వేరే సాక్ష్యాలు అవసరం లేదు. అది మన జీవితాల ద్వారా ప్రతిబింబిస్తుంది. కేవలం వ్యక్తిగతంగానే కాకుండా సామాజికంగా కూడా ఈ మార్పు కనపడుతుంది అని తెలియజేశారుఈ కార్యక్రమంలో హార్వెస్ట్ ఇండియా అధినేత కత్తెర హెనీ క్రిస్టినా , జెడ్పీ సీఈఓ జ్యోతి బసు , ఎస్ ఈ ఆర్ డబల్యూ ఎస్ అండ్ ఎస్ కల్యాణ్ చక్రవర్తి , రెవ. న్యూటన్ నేమలికంటి , అకౌంట్స్ ఆఫీసర్ సామ్యూల్ పాల్ , మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నిర్మల భారతి మరియు జిల్లా ప్రజా పరిషత్, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ మరియు ఆర్ బ్ల్యూఎస్ అండ్ ఎస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మెప్మా శాఖలో భారీ కుంభకోణం

### పల్నాడు జిల్లా లో మెప్మా శాఖలో లోతైన దర్యాప్తు

### జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 19: మెప్మా శాఖలో భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. చిలకలూరిపేట, సత్తెనపల్లి, నరసరావుపేట ప్రాంతాల్లో నకిలీ స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి, సుమారు రూ.10 కోట్ల రూపాయల మేర నిధుల దుర్వినియోగం జరిగినట్టు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ వ్యవహారంపై గురువారం నాడు పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు పూర్తి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ స్కామ్ వెనుక ఉన్న వారిని ఎవ్వరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని స్పష్టం చేశారు. అవసరమైతే నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమంగా సంపాదించిన ఆస్తులను జప్తు చేయాలన్నా వెనుకాడవద్దు అంటూ జిల్లా కలెక్టర్‌కు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఈ మెప్మా స్కామ్‌పై లోతైన దర్యాప్తు కొనసాగుతుండగా, త్వరలోనే కీలక అరెస్టులు జరిగే అవకాశం ఉందని కలెక్టర్ సమాచారం.

## ఆక్స్ ఫర్డ్ 27వ వార్షిక క్రీడాత్సవాలు...



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 19.

స్థానిక గుంటూరు నగరంలోని ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణంలో ఆక్స్ ఫర్డ్ 27వ వార్షిక క్రీడా మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ క్రీడా మహోత్సవాలను ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఫ్రాన్సిస్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ క్రీడా మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ క్రీడా కార్యక్రమములో ఏటి అగ్రహారం బ్రాంచ్ కి చెందిన విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఆక్స్ ఫర్డ్ ప్రిన్సిపాల్ సీతామహాలక్ష్మి విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బాలబాలికలకు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమని ఈ సందర్భంగా తెలియజేశారు. పిల్లలు స్కూల్ స్థాయి నుండి క్రీడాలలో పాల్గొనడం వలన మానసికంగా శారీరకంగా దృడంగా ఉంటారని చెప్పారు. ప్రతి విద్యార్థి స్కూల్ స్థాయి నుండే క్రీడాలలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమం ఘనంగా జరగడానికే సహకరించిన తల్లిదండ్రులకు బోధన యాత్ర సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## చుక్క డేవిడ్ అస్తమయం...




చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 19: చిలకలూరిపేట : మార్కెట్ యార్డ్ రిటైర్డ్ ఉద్యోగి, మర్రి రాజశేఖర్ అభిమాని చుక్కా డేవిడ్ నిన్న మధ్యాహ్నం వచ్చిన బ్రెయిన్ స్ట్రోక్ తో శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట వరకు మృత్యువుతో పోరాడి తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే హుటాహుటిన గుంటూరు జనరల్ హాస్పిటల్ కి వెళ్లి వారి పార్థివ దేహాన్ని చూసి చలించిపోయి , కుటుంబ సభ్యులతో తమ అనుబంధాన్ని పంచుకున్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ .వీరి అంత్యక్రియలు శనివారం ఉదయం 10 గంటలకు తూర్పు మాలపల్లి లోని వారి స్వగృహం వద్ద నుండి ప్రారంభమవుతాయని వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు.

### ఆర్టీసీ ఔట్సోర్సింగ్ వర్కర్స్,

## హమాలీలకు స్వచ్ఛ పరికరాల పంపిణి కార్యక్రమం...



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 19.ఆర్టీసీ ఔట్సోర్సింగ్ సిబ్బంది, కార్మికులకు స్వచ్ఛ పరికరాలను పంపిణీ చేసిన నెల్లూరు జోనల్ ఆర్టీసీ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి.ఏపీలో మహిళలకు ఉచిత బస్సు పథకం సూపర్ సక్సెస్ అయ్యింది.దీంతో ఆర్టీసీ బస్సుల్లో పరిశుభ్రత పెంచే దిశగా ప్రభుత్వం స్వచ్ఛ ఆర్టీసీ కార్యక్రమం చేపట్టింది.ఆ కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ సిబ్బంది, కార్మికులకు కావాల్సిన స్వచ్ఛ పరికరాలను పంపిణీ చేస్తున్నాం. నెల్లూరు జిల్లాలో స్వచ్ఛ పరికరాల పంపిణీ పూర్తయింది.. ఈరోజుగుంటూరు 1, 2 డిపోల్లో ఈ కార్యక్రమం నిర్వహించాం. స్వచ్ఛ ఆర్టీసీ కార్యక్రమం కోసం పని చేసే సిబ్బందిని ప్రోత్సహించే విధంగా ఈ స్వచ్ఛ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాం..

## రెండు పోలియో చుక్కలు..

**బాలల భవిష్యత్తుకు రెక్కలు**
**- ఎంపీడీవో జి ఎస్ వి శేషగిరిరావు.**




మచిలీపట్నం (పెన్ పవర్ ) డిసెంబర్ 19: అప్పుడే పుట్టిన ఐదు సంవత్సరాల పిల్లలు లోపు రెండు పోలియో చుక్కలు భవిష్యత్తు ఈ డిసెంబర్ 21 తారీఖున ఆదివారం వేయించండి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వెయ్యండి.అనే నినాదాలతో ఈరోజు ఎంపీడీవో జి ఎస్ వి ఆధ్వర్యంలో డ్వాక్రా గ్రూప్ అక్క చెల్లెమ్మలతోపాటు ప్రచార ర్యాలీ నిర్వహించారుఈ కార్యక్రమంలో చినఓగిరాల పీహెచ్సీసి సూపర్వైజర్ నాగార్జున, అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ ఇ. హారతి నిర్మల్, ఏపిఎం బి. అమలేశ్వరరావు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.


## పేద విద్యార్థినికి చేయూత



భట్టిప్రోలు పెన్ పవర్ డిసెంబర్, 19:భట్టిప్రోలు గ్రామపంచాయతీ అద్దేపల్లి లో నివసిస్తున్న దివి హ రిత ఇంటర్ చదువుతూ పేదరికం కారణం గా ఫీజులు కట్టలేక విద్యకు దూరమైనందున చిన్ననాటి మిత్రుల గ్రూప్ 1976-77 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల తరపున పసుపు లేటి శివరామ ప్రసాద్ అభ్యర్థన మేరకు హైదరాబాద్ లో నివసిస్తున్న భట్టిప్రోలు గ్రామ వాసి బట్టు నాంచారయ్య(చారి) ఆ విద్యార్థికి చేయూతనిచ్చారు.ఆ విద్యార్థిని ఫీజు మొత్తం చెల్లించి విద్యకు తొడ్పాటు ఇచారు. దీనిలో భాగంగా బ్యాచ్ విద్యార్థులు ఆ విద్యార్థిని కుటుంబం నకు, పుస్తకాలు బట్టలు,స్కూల్ యూనిఫామ్,పౌష్టిక ఆహారం, నిత్యావసరసరుకులు అందించారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న అతిధి బోలిశెట్టి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ 1976-77విద్యార్థుల సేవలను, దాత బట్టు నాంచారయ్య ధాత్రుత్వాన్నీ ప్రశాంశించారు.దీనిలో మద్దుల వెంకటరత్నం, సయ్యద్ యూసఫ్,పి. రమేష్,పసుపు లేటి శివరామ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాలను

## ఆకస్మిక తనిఖీ చేసిన డిఇఓ వి. సుబ్బారావు



మచిలీపట్నం (పెన్ పవర్) డిసెంబర్ 19:బట్ట జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి యు వి సుబ్బారావు శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు పాఠశాలను సందర్శించి పాఠశాలలోనే రికార్డులను పరిశీలించడంతోపాటు విద్యార్థులను కలిసి పలు ప్రశ్నలకు సమాధానం అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా పదో తరగతి విద్యార్థిలను కలిసిన డీఈవో సామాజిక శాస్త్రంలో పలు ప్రశ్నలను అడిగి సమాధానాలు అడిగి తెలుసుకున్న గా ఎవరు సమాధానం చెప్పకపోవడంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారుపాఠశాలలో బోధన తీరు మెరుగుపడాలని మరోసారి పాఠశాల సందర్శించడం జరుగుతుందని అప్పటికి విద్యార్థుల్లో విద్యా సామర్థ్యత మెరుగుపడాలని అలాకానిపక్షంలో ఉపాధ్యాయులపై చర్య తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు



# చరిత్ర సృష్టించిన నారా లోకేష్ యువగళం పాదయాత్ర

**వైసిపి రాక్షస పాలన అంతమొందించిన యాత్ర రెండేళ్ల జ్ఞాపకం**
**భారీ కేక్ కట్ చేసిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 19: తెలుగుదేశం పార్టీ (టీడీపీ) జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహించిన యువగళం పాదయాత్ర ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఒక మైలు రాయిగా నిలిచింది. ఈ పాదయాత్ర యువత సమస్యలను ప్రస్తావిం చడం, ప్రజలతో సంబంధాలు పెంచుకోవడం మరియు అప్పటి వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడం లక్ష్యంగా సాగింది. ఈ పాదయాత్ర పూర్తయిన రెండేళ్ల పూర్తయిన సందర్భంగా, నరసరావుపేట నియోజకవర్గంలో గురువారం సాయంత్రం భారీ జ్ఞాపకోత్సవ కార్యక్రమం జరిగింది. నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు కార్యకర్తలు భారీ సమూహం మధ్యన కేక్ కట్ చేశారు. నారా లోకేష్కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ నారా లోకేష్ నిర్వహించిన యువగళం పాదయాత్ర వల్ల రాష్ట్రంలో కూటమి అధికారం చేపట్టింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. యువగళం పాదయాత్ర వివరాలునారా లోకేష్ కుప్పం (చిత్తూరు జిల్లా) నుంచి 2023 జనవరి 27న యువగళం పాదయాత్రను ప్రారంభించారు. మొదట్లో 400 రోజులు, 4,000 కిలోమీటర్లు కవర్ చేయాలని ప్లాన్ చేశారు. ఈ పాదయాత్ర యువతకు తమ సమస్యలను వ్యక్తపరచడానికి ఒక వేదికగా ఉద్దేశించబడింది, మరియు రాష్ట్రవ్యాప్తంగా యువతను ఏకం చేయడం దాని ముఖ్య ఉద్దేశ్యం.



పాదయాత్ర కుప్పం నుంచి ప్రారంభమై, ఆంధ్రప్రదేశ్లోని వివిధ జిల్లాల గుండా సాగింది. 2023 సెప్టెంబర్ 1 నాటికి 200 రోజుల్లో 2,700 కిలోమీటర్లు పూర్తి చేశారు. అయితే, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుతో సంబంధం ఉన్న కారణాల వల్ల పాదయాత్ర తాత్కాలికంగా నిలిపివేయబడింది. తర్వాత 2023 నవంబర్ 27న కోనసీమ జిల్లాలోని పోడలాడ వద్ద నుంచి తిరిగి ప్రారంభమైంది. చివరికి, 226 రోజుల్లో 3,132 కిలోమీటర్లు కవర్ చేసి, 2023 డిసెంబర్ 18న విశాఖపట్నం గాజువాక శివాజీనగర్ వద్ద ముగిసింది. ఈ పాదయాత్ర ద్వారా నారా లోకేష్ ప్రజల సమస్యలను నేరుగా విన్నారు, వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ విధానాలను విమర్శించారు మరియు టీడీపీ హామీలను ప్రకటించారు. ఇది యువతను మొబిలైజ్ చేయడంలో కీలక పాత్ర పోషించింది. 2024 సాధారణ ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి విజయానికి ఈ పాదయాత్ర బలమైన పునాది వేసింది. పాదయాత్రలో లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలతో సంప్రదించి, వారి ఆకాంక్షలను అర్థం చేసుకున్నారు, ఇది పార్టీని పునరుజ్జీవింపజేసింది

# చంద్రబాబుకు బిజినెస్ రిఫార్మర్ పురస్కారం..

**అవరోధాలు, సంక్షోభాలు,**
**సవాళ్లను ఎదిరించి ముందుకు సాగడమే చంద్రబాబు బలం**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 19: చిలకలూరిపేట: ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి 'విజన్ కలిగిన నాయకుడు' అన్న మాజీ రాష్ట్రపతి, స్వర్గీయ డాక్టర్ ఏ.పీ.జే అబ్దుల్ కలాం వ్యాఖ్యలు ఎప్పటికీ నిజమ వు తూనే ఉంటాయని, ఎన్నో ప్రశంసలు, పురస్కారాలకు ప్రామాణికం అవుతుందని ఎవరూ ఊహించి ఉండరు. హైద రాబాద్ ను గ్లోబల్ హబ్ గా తీర్చిదిద్దే క్రమంలో చంద్రబాబు ఎన్నో అవమానాలు, అవహేళనలు ఎదుర్కొన్నారు. కానీ ఎక్కడా ఆయన తన ఆత్మస్థైర్యం కోల్పోలేదు. అనుకున్నది సాధించారు. ఎన్ని అవాం తరా లు, అడ్డంకులు, సవాళ్లు, సంక్షోబాలు ఎదురైనా మొక్కవోని సంక ల్పంతో లక్ష్యసాధన దిశగా సాగడమే ఆయన బలం. సాంకేతికత ఆధారిత పాలనను దేశానికి పరిచయం చేసిన మార్గదర్శకుడికి నేడు ప్రముఖ దినపత్రిక ది ఎకనమిక్ టైమ్స్ ప్రకటించిన ప్రతిష్టాత్మక పుర స్కారం .. ఆయన పనితీరును మరోమారు దేశం గుర్తించేలా చేసింది. దార్శనిక నేతకు లభించిన బిజినెస్ రిఫార్మర్ పురస్కారం.. రాష్ట్ర పారిశ్రామిక రంగానికే మణిహారంగా భావించాలి. ప్రణాళికాబద్ధమైన ఆయన పనితీరు.



దూరదృష్టితో కూడిన ఆలోచనలు, సుస్థిర అభివృద్ధికి సోపానాలుగా నిలుస్తాయనేది కాదనలేని నిజం. తెలుగు ప్రజలు ఆయనపై పెట్టుకున్న నమ్మకం.. విశ్వాసం ఎప్పుడూ వమ్ముకాలేదు. రాష్ట్ర విభజన సమయంలో దిక్కుతోచని స్థితిలో చీకట్లపాలైన ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్ కు ఆయనే వెలుగు చుక్కానిలా మారారు. రాష్ట్ర దశ, దిశను మార్చే సమర్థుడి ప్రజల హృదయాల్లో నిలిచారు. అలానే గత పాలకుల విధ్వంసం, వినాశనంతో పతనావస్థకు చేరిన ఏపీని కేవలం ఏడాదిన్నరలోనే గట్టెక్కించాడు. అవినీతితో కుళ్లిపోయిన అన్ని వ్యవస్థల్ని అద్భుతంగా గాడిన పెట్టారు. ఇలా ప్రతిసారి రాజకీయ విమర్శకులు, గిట్టనివారి ఊహకు అందనివిధంగా ఎదిగి చూపించడం చంద్రబాబుకే సాధ్యమైంది. ప్రధాని మోదీ తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో అభివృద్ధిలో చంద్రబాబును రోల్ మోడల్ గా తీసుకున్నానని చెప్పడం తెలుగుజాతి అభిమాన నాయకుడి వినూత్న ఆలోచనలకు, కార్యదక్షతకు నిదర్శనం" అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

## సంక్షేమాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం - విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

పెన్ పవర్,డిసెంబర్ 19,అద్దంకి: రాష్ట్రం లో సంక్షేమంతో పాటు అన్ని ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నియోజకవర్గం లోని బల్లికురవ మండలం వైదన గ్రామంలో మంత్రి గొట్టిపాటిరవికుమార్ , సహచర మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామితో కలిసి శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా 73 లక్షలతో ఆధునీకరించిన సాంఘిక, సంక్షేమ బాలుర వసతి గృహాన్ని మంత్రులు ఇరువురు ప్రారంభించారు. అనంతరం సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఆ తరువాత వైదన గ్రామంలో 20 లక్షలతో నిర్మించిన డ్రైనేజీ సైడ్ కాలువలను ప్రారంభించారు. అనంతరం మండల పరిషత్ పాఠశాలలో 10 లక్షలతో నిర్మించిన ప్రహరీ గోడను ప్రారంభించారు. అదే గ్రామంలో దాతల సహకారంతో 50 లక్షలతో నిర్మించిన ముస్లిం కమ్యూనిటీ హాలును ప్రజలకు అంకితం చేశారు. వైదన జిల్లా పరిషత్ పాఠశాలలో 199 మంది విద్యార్థులకు దాతల సహాయంతో ఉచితంగా సైకిళ్లను మంత్రులు రవికుమార్ , విరాంజనేయ స్వామి అందించారు . ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చామని తెలిపారు. దూరం ఎక్కువగా ఉండే కారణంతో విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని అద్దంకి నియోజకవర్గంలో ఇప్పటి వరకు 5,542 మంది ఉన్నత పాఠశాల, జూనియర్ కాలేజ్ విద్యార్థినీ, విద్యార్థులకు దాతలు యస్ ఆర్ ఆర్ , అసిస్ట్ సేవా సంస్థ నిధులతో సైకిళ్లను ఉచితంగా అందించామని ఆయన తెలిపారు. రాజకీయాలకు సంబంధం లేకుండా, రాజకీయ నాయకుల పేర్లు, పార్టీ గుర్తులు లేకుండా విద్యార్థులందరికీ యూనిఫామ్, బ్యాగులు, పుస్తకాలతో పాటు షూలు కూడా పంపిణీ చేశామన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా, ప్రతి పాఠశాలలోనూ మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. టీచర్ల కొరత తీర్చేందుకు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు మెగా డిఎస్సీ ద్వారా ఒకేసారి 16,300 ఉపాధ్యాయ పోస్టులను కూటమి ప్రభుత్వంలో భర్తీ చేశామని వెల్లడించారు. పిల్లలు అందరూ కష్ట పడి చదివి ఉన్నత స్థానాలకు



వెళ్లాలని మంత్రి గొట్టిపాటి ఆకాంక్షించారు. అదే విధంగా వసతి గృహాల సంరక్షకులు అందరూ విద్యార్థులను జాగ్రత్తగా చూసుకోవాలని హితవు పలికారు. వైదనలో అంగన్ వాడీ సభ్యులకు మంత్రులు గొట్టిపాటి, డోలా 5జీ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ సాంఘీక, సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎస్సీ హాస్టల్స్ లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. పెన్షన్లు, ఉచిత బస్, రైతుకు ఆర్థిక సహాయం, పిల్లల చదువులకు చేయూత వంటివి ఎన్నో చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలోనూ రహదారులు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు . గ్రామీణ ప్రాంతాల్లో కోట్లాది రూపాయిల ప్రజాధనంతో నిర్మించిన రోడ్లను దమ్ము ట్రాక్టర్లతో తొక్కించేస్తున్నారని, దీనితో సంవత్సరానికే రోడ్లు ధ్వంసం అవుతున్నాయని మంత్రి గొట్టిపాటి అసహనం వ్యక్తం చేశారు. వాటికి రబ్బరు తొడుగులు వేసుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధితో పాటు, ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన విధ్వంసం గురించి కూడా ప్రజలు ఆలోచించాలని మంత్రి గొట్టిపాటి కోరారు. కార్యక్రమంలో కూటమి నేతలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# అధిక ధరలకు ఎరువులను అమ్మితే చర్యలు తప్పవు.

భట్టిప్రోలు, పెన్ పవర్ డిసెంబర్, 19:
ఎరువుల దుకాణదారులు అధిక ధరలకు ఎరువులను వెక్కిరిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ కే ధనరాజు అన్నారు.భట్టిప్రోలు మండలం లోని పలు ఎరువుల దుకాణాల్లో శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ఇందులో ప్రత్యేక ఎరువుల ఎన్ఫోర్స్ మెంట్ ఆఫీసరు అయిన బాపట్ల ఏడీఏ కె.ధనరాజ్ ఎరువుల దుకాణాల్లో ఉన్న గ్రౌండ్ బాలన్స్ ను మరియు ఈ పాస్ తో పాటు పోల్చి చూశారు. ఎప్పటి కప్పుడు ఈ పాస్ ను క్లియర్ గా ఉంచుకోవాలని దుకాణాల నిర్వాహకులకు సూచించారు.అంతే కాకుండా ఎరువులను ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకి అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అన్నీ షాపుల్లో అమ్మకాలు జరిపే ఎరువులకు తప్పనిసరిగా ఫాం "ఓ" ఇన్ క్లూజన్ అయి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డి, రైతు సేవా కేంద్రం సిబ్బంది,ఆయా షాపుల సిబ్బంది పాల్గొన్నారు.



## అమర జవాన్ శ్రీనివాసరావు సేవలు అజరామరం.



భట్టిప్రోలు, పెన్ పవర్ డిసెంబర్, 19:భారతదేశ సరిహద్దుల్లో అహర్నిశలు సేవలందించి ఆ శువులు బాసిన వీర జవాన్ శ్రీనివాసరావు సేవలు అజరామజర మని వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు అన్నారు.శుక్రవారం మండలంలోని ఐలవరం గ్రామంలో అమర జవాన్,భారత ఆర్మీ సైనికుడు గాలి శ్రీనివాస రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు పాల్గొని, వీర సైనికుడి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అమర జవాన్ గాలి శ్రీనివాసరావు త్యాగాన్ని స్మరించుకుంటూ,దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన సైనికులు ఎప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఎమ్మెల్యే ఆనందబాబు పేర్కొన్నారు.వారి త్యాగ స్ఫూర్తి భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు.ఈకార్యక్రమంలోభట్టిప్రోలు మండల పరిధిలోని కూటమి నాయకులు,పార్టీ కార్యకర్తలు,స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### పేకాట స్థావరంపై పోలీసుల దాడి తొమ్మిది మంది అరెస్ట్



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 19: చిలకలూరిపేట: రూరల్ మండల పరిధిలోని గోపాలంవారిపాలెం గ్రామ శివార్లలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట స్థావరంపై రూరల్ పోలీసులు మెరుపు దాడి చేశారు. పోలీసులకు అందిన ముందస్తు సమాచారం మేరకు, రూరల్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ తన సిబ్బందితో కలిసి ఈ తనిఖీలు చేపట్టారు.ఈ దాడిలో 'కోత ముక్క' ఆడుతున్న తొమ్మిది మందిని పోలీసులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి ?18,200 నగదును, అలాగే వారు వినియోగిస్తున్న ఒక ఆటోను, నాలుగు మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

### నరసరావుపేటలో అంజుమాన్

### కాంప్లెక్స్ భవన స్లాబు పనులకు శుభారంభం



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 19: నరసరావుపేట పట్టణంలో ముస్లిం సోదరుల అంజుమాన్ కాంప్లెక్స్ భవనానికి శుక్రవారం ఉదయం స్లాబు వేయు పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరసరావుపేట శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద బాబు కొబ్బరికాయ కొట్టి స్లాబు పనులకు శుభారంభం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ, అంజుమాన్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తయితే ముస్లిం సోదరులకు అనేక విధాలుగా ఉపయోగపడుతుందని తెలిపారు. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, మైనారిటీల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు, అంజుమాన్ కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, పలువురు నాయకులు మరియు స్థానికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## చుక్క డేవిడ్ అస్తమయం...




చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 19: చిలకలూరిపేట : మార్కెట్ యార్డ్ రిటైర్డ్ ఉద్యోగి, మర్రి రాజశేఖర్ అభిమాని చుక్కా డేవిడ్ నిన్న మధ్యాహ్నం వచ్చిన బ్రెయిన్ స్ట్రోక్ తో శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట వరకు మృత్యువుతో పోరాడి తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే హుటాహుటిన గుంటూరు జనరల్ హాస్పిటల్ కి వెళ్లి వారి పార్థివ దేహాన్ని చూసి చలించిపోయి , కుటుంబ సభ్యులతో తమ అనుబంధాన్ని పంచుకున్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ .వీరి అంత్యక్రియలు శనివారం ఉదయం 10 గంటలకు తూర్పు మాలపల్లి లోని వారి స్వగృహం వద్ద నుండి ప్రారంభమవుతాయని వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు

## ఎమ్మెల్యేలు పనితీరు పై నెగిటివ్ ఉందా

**విజయవాడ, డిసెంబర్ 19, పెన్ పవర్:** ప్రభుత్వ అధినేత తీసుకునే నిర?యాలు కొంత వరకే పనిచేస్తాయి. కానీ ఎమ్మెల్యేల పనితీరు మాత్రం తీవ్రంగా ప్రభావం చూపుతాయి. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలను మాత్రమే చూస్తారు. ఇప్పుడు కూటమి పార్టీలకు కూడా ఇదే తలనొప్పిగా మారింది. 164 స్థానాల్లో కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీలు గెలిచాయి. అది మొన్నటి ఎన్నికల్లో వరంగా కనిపించినా రానున్న ఎన్నికల్లో శాపంగా మారనున్నాయి. ఎందుకంటే ఖచ్చితంగా లోకల్ ఎమ్మెల్యేలపై ప్రతికూలత ఉంటుందన్నది వాస్తవం. ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచిన వారు అన్ని సమస్యలను పరిష్కరించలేరు. అదేసమయంలో అనేక కొత్త సమస్యలు వచ్చిపడతాయి. వాటిని పరిష్కరించుకోవాలంటే ప్రభుత్వం నుంచి నిధులు అందడం లేదుగతంలో సంక్షేమ పథకాలు తక్కువగా.. అభివ ృద్ధి పనులకు ఎక్కువగా నిధులు వినియోగించేవారు. కానీ 2019 నుంచి ఆ పరిస్థితి మారింది. నాడు జగన్ ప్రభుత్వమైనా, నేడు కూటమి ప్రభుత్వమైనా సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది. అభివ ృద్ధికి అవసరమైన నిధులను కేటాయించలేకపోతుంది. మరొకవైపు కూటమి ప్రభుత్వానికి రాజధాని అమరావతి ప్రధానంగా మారింది. దీంతో నిధులు, తీసుకు వచ్చిన అప్పులు రాజధాని అమరావతిలోనే కుమ్మరిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సయితం అమరావతికి తీసుకు వచ్చిన రుణాలను వేరే వాటికి ఉపయోగించలేమని, అలాగే తీసుకున్న అప్పులను కూడా కొన్నింటికే పరిమితం చేస్తామని పదే పదే చెబుతున్నారు.మరొకవైపు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో పనులు జరగకపోవడంతో పాటు మద్యం, ఇసుక వంటి వాటిల్లో వేలుకాదు.. ఏకంగా చేతులే పెట్టేశారు. అదీ కూటమికి ఇబ్బందికరంగా మారింది. 164 మంది కూటమి ఎమ్మెల్యేల్లో అత్యంత తక్కువగా అంటే దాదాపు నలభై మంది ఎమ్మెల్యేలు మాత్రమే నిధులు ఎలాగోలా తెచ్చుకుని తమ నియోజకవర్గాల్లో సమస్యలను పరిష్కరించుకుంటున్నారు. మిగిలిన 120కి పైగా స్థానాల్లో ఎమ్మెల్యేలు మంత్రుల చుట్టూ తిరిగినా ఫలితం కనిపించడం లేదని వాపోతున్నారు. దీంతో ఇటు ఎమ్మెల్యేల అక్రమాలు, అవినీతి మరొకవైపు నియోజకవర్గాల్లో సమస్యలు పేరుకుపోవడం కూటమి పార్టీకి మైనస్ గా మారింది. మరో మూడేళ్లలో వీటి నుంచి బయటపడాలంటే మాత్రం పెద్దయెత్తున కసరత్తు జరగాల్సి ఉంటుంది.

### స్వర్ణగ్రామాలుగా సచివాలయాలు

**విజయవాడ, డిసెంబర్ 19,పెన్ పవర్:** ఏపీ సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఏపీలో గ్రామ, వార్డు సచివాలయాల పేర్లను మారుస్తూ నిర?యం తీసుకున్నారు. వాటి పేర్లను స్వర్ణగ్రామం శాఖగా మార్చుననట్లు ప్రకటించారు. కలెక్టర్ల సమావేశంలో చంద్రబాబు ఈ ప్రకటన చేశారు. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు జారీ అవుతాయని తెలిపారు. ఒకటి లేదా లేదు రోజుల్లో దీనికి సంబంధించి జీవో జారీ చేసే అవకాశముందని తెలుస్తోంది. గత వైసీపీ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటిల్లో చాలా మార్పులు చేస్తుండగా.. ఇప్పుడు పేరును మార్చడం చర్చనీయాంశంగా మారింది.అమరావతిలోని సచివాలయంలో బుధవారం కలెక్టర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థపై చర్చ జరిగింది. ఈ సందరరేగా వాటి పేరును స్వర్ణగ్రామంగా త్వరలో మార్చుతున్నట్లు చంద్రబాబు స్పష్టతిచ్చారు. వీటి పేరును మార్చుతారనే ప్రచారం ఎప్పటినుంచో జరుగుతోంది. స్వర?ంధ్ర విజన్-2047లో భాగంగా గ్రామ, వార్డు సచివాలయాను విజన్ యూనిట్లుగా ఉపయోగించుకోవాలని గతంలో చంద్రబాబు సూచించారు. విజన్ సాధించడంలో వీటి పాత్ర కీలకమని తెలిపారు. ఆ విజన్‌లో భాగంగా రాష్ట్రాభివ ృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక తయారుచేశారు.ఈ క్రమంలో గ్రామ, వార్డు సచివాలయాల పేర్లు మార్చడం హాట్‌టాపిక్‌గా మారింది.గ్రామ స్థాయిలో గ్రామ, వార్డు సచివాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇంతకముందు ఏదైనా ప్రభుత్వ సేవలు, సర్టిఫికేట్లు పొందాలంటే ఎమ్మార్వో ఆఫీస్‌కు వెళ్లాల్సి వచ్చింది. ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ రోజులపాటు తిరగాల్సి వచ్చేది. కానీ గ్రామ సచివాలయాలు వచ్చాక ఊర్లోనే ప్రజలు అన్నీ ప్రభుత్వ సేవలు పొందుతున్నారు. ఏదైనా సర్టిఫికేట్ కావాలన్నా ఇక్కడికి వెళ్లి దరఖాస్తు పెట్టుకుంటే వెంటనే మంజూరు చేస్తున్నారు. అందుకేకాకుండా సచివాలయ ఉద్యోగులు నేరుగా ఇంటికి వచ్చి సేవలు అందిస్తున్నారు.ద

## వైసీపీలో తిరుగుబాటు!



**ఒంగోలు, డిసెంబర్ 18, పెన్ పవర్:** సాధారణంగా ఏదైనా రాజకీయ పార్టీకి ఓటమి ఎదురైతే గుణపాఠాలు నేర్చుకుంటుంది. తనలో కొన్ని రకాల మార్పులు తెచ్చుకుంటుంది. కానీ ఎందుకో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఆ పరిస్థితి లేదు. ఆ పార్టీ నాయకత్వంలో మార్పు కంటే.. పార్టీలో నేతల మార్పున కే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తోంది. అలా ఎందుకు చేస్తుందో అర్థం కావడం లేదు. ఒక నేతను అధికారుల మాదిరిగా బదిలీ చేస్తున్నట్టు వేరే జిల్లాల్లో పోటీ చేయించడం అనేది ఇండియన్ పొలిటికల్ హిస్టరీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే చూసాం. ఎంతకాలం ఈ మార్పులతో అని సొంత పార్టీ నేతలు అధినేత జగన్మోహన్ రెడ్డి వైఖరిపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బదిలీ చేస్తే ఊరుకున్నాం కానీ.. ఇప్పుడు అపోజిషన్ లో ఉండగా బదిలీ చేయడం ఏమిటని.. సొంత జిల్లా, సొంత ప్రాంతం వదులుకొని వేరే చోట రాజకీయం చేయడం ఏమిటనేది నేతల వాదన. ఒక ప్రయోగం వికటించింది. మళ్లీ అటువంటి ప్రయోగాన్ని అనుసరించడం ఎంతవరకు కరెక్ట్ అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు నిలదీసినంత పని చేస్తున్నారు. 2014 ఎన్నికల్లో కొత్తవారితో ప్రయోగం చేశారు జగన్మోహన్ రెడ్డి. కానీ మిశ్రమ ఫలితాలు వచ్చాయి. రాయలసీమలో కొత్త వారితో పాటు సీనియర్లు గెలవగలిగారు. కోస్తాలో సైతం కొంత ఫలితం ఇచ్చింది. గోదావరి తో పాటు ఉత్తరాంధ్రలో అరకొర స్థానాలను అలా కైవసం చేసుకున్నారు. 2019 విషయానికి వచ్చేసరికి కొత్త వారికి ఎక్కువగా చాన్స్ ఇచ్చారు. దాదాపు అందరూ గెలిచేశారు. అయితే అప్పటివరకు తన ముఖం చూసి వేశారని భావించారు జగన్మోహన్ రెడ్డి. మరి అదే ధీ మా 2024 ఎన్నికల్లో ఉండాలి కదా. తన పాలన రెఫరెండం అనుకోవచ్చు కదా. కానీ అలా అనుకోలేదు. తాను గుడ్.. మీరు బ్యాడ్ అన్నట్టు ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చేశారు. 80 చోట్ల మార్పులు చేశారు. కానీ ఆ ప్రయోగం దారుణంగా విఫలమయింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దారుణ పరాజయం ఎదురయింది.ఇప్పుడు కూడా అదే ప్రయోగం మొదలుపెట్టారు జగన్మోహన్ రెడ్డి. ఇప్పటికీ అదే ధోరణితో ముందుకు వెళుతున్నారు. ఎక్కడో చిలకలూరిపేట లో ఉన్న విడదల రజిని తీసుకొచ్చి రేపల్లెలో పోటీ చేయమంటున్నారు. ఎక్కడో నెల్లూరు జిల్లాకు చెందిన అనిల్ కుమార్ యాదవ్ ను తెచ్చి గుంటూరులో పోటీ చేయమంటున్నారు. ఇప్పటికీ ఆ నియోజకవర్గాల ప్రయోగం అలానే చేస్తున్నారు. గత ఎన్నికల్లో మార్చిన 80 మంది అభ్యర్థులను సొంత ప్రాంతాలకు పంపించడం లేదు. తెలియని ఊరిలో రాజకీయం చేయమంటే ఎలా అని ఆవేదనతో ఉన్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఉన్న ఊరిలోనే రాజకీయం చేస్తామంటే కుదరని రోజులు ఇవి. ఎక్కడికో వెళ్లి రాజకీయాలు చెయ్యమనడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి పులివెందులను కాదని ఉత్తరాంధ్రకు వచ్చి పోటీ చేయగలరా? అంతెందుకు పులివెందులను విడిచిపెట్టి కడప జిల్లా కేంద్రానికి రాగలరా? ఇలా ఎన్నెన్నో నిలదీసినంత ప్రశ్నలు వైసిపి నుంచి వస్తున్నాయి. మళ్లీ చేర్పులు మార్పులు అంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే అసహనం పెరగడం ఖాయం. ఇక తేల్చుకోవాల్సింది జగన్మోహన్ రెడ్డి మాత్రమే.

# కొత్త అధ్యక్షులపై లోకేష్ మార్క్



**విజయవాడ, డిసెంబర్ 19, పెన్ పవర్:**
కూటమిలో ఆయనదే కీరోల్. ఏపీ సర్కార్‌ను నడిపించడంలో కూడా కీలక పాత్ర. తెలుగు దేశం పార్టీలో ఆయనే నంబర్ 2. అటు ప్రభుత్వంలో, ఇటు పార్టీలో కీలక వ్యవహారాలన్నీ లోకేశ్ చక్కబెడుతున్నారు. ఈ క్రమంలో లేటెస్ట్‌గా టీడీపీ జిల్లా అధ్యక్షుల నియామకం ఆసక్తికరంగా మారింది. 26 జిల్లాలకు అధ్యక్షులను ఖరారు చేశారు. రాష్ట్ర కార్యవర్గం కూర్పును పూర్తి చేశారు. ఇప్పటికే ఖరారు చేసిన 26 మంది ఎంపిక సమయంలో పార్టీ త్రిసభ్య కమిటీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌తో చర్చించినట్లు తెలుస్తోంది.
అయితే టీడీపీ జిల్లా రథసారధుల లిస్ట్‌ను చూస్తే ఎక్కువగా కొత్తవారే ఉన్నారు. ఇందులో ఎక్కువ మంది లోకేశ్ టీమ్‌లోని కీలక లీడర్లుగా చెబుతున్నారు. జిల్లా అధ్యక్షుల నియామకంలో క్యాస్ట్ ఈక్వేషన్స్‌కు, సీనియారిటీకి ప్రయారిటీ ఇవ్వడంతో పాటు యువనేతలకు ప్రాధాన్యం ఇచ్చింది టీడీపీ హైకమాండ్. కొత్తగా అధ్యక్ష బాధ్యతలు తీసుకోబోయేవారిలో సీనియర్ లీడర్లు, మాజీ మంత్రులు పనబాక లక్ష్మి, కాలువ శ్రీనివాసులు, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, మాజీ జడ్పీ ఛైర్మన్ గద్దె అనురాధ, మాజీ ఎమ్మెల్యేలు మంతెన రామరాజు, కొమ్మాలపాటి శ్రీధర్, పిల్లి మాణిక్యాలరావు, బీద రవిచంద్ర, సుగవాసి ప్రసాద్ ఉన్నారు.సేమ్‌టైమ్ యువతకు కూడా అదే స్థాయిలో ప్రయారిటీ ఇచ్చారు. కిమిడి నాగార్జున, మోజోరు తేజోవతి, పట్టాభిరామ్, కోట్ని బాలాజీ, జ్యోతుల నవీన్, బొడ్డు వెంకటరమణ చౌదరి, గుత్తల సాయి, సలగల రాజశేఖర్, ఎంఎస్ రాజు, సి.భూపేష్ రెడ్డి వంటి వారు 40 నుంచి 50 ఏళ్ల మధ్యలోపు వారే. వీరంతా లోకేశ్ టీమ్‌గానే చెబుతున్నారు.లోకేశ్ టీమ్ అంటే అంతా యువనేతలే. పార్టీ రాష్ట్ర కార్యవర్గంలోనూ యంగ్ లీడర్లు..దూకుడుగా పనిచేసే నాయకులే ఉన్నారు. అయితే 26 జిల్లా అధ్యక్షుల్లో పదికి పైగా జిల్లాలకు పార్టీ పగ్గాలు..యువ నేతలకు ఇచ్చారు. అయితే ఈ క్రమంలో వైజాగ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో లోకేశ్ చేసిన కామెంట్స్ చర్చకు దారి తీస్తున్నాయి. యువ నాయకులంతా మిస్సైల్స్‌లాగా పనిచేస్తుంటే..సీనియర్ లీడర్లు జీపీఎస్‌లాగా డైరెక్షన్స్ ఇస్తున్నారని చెప్పారు లోకేశ్‌అంటే యువ నేతలంతా మిస్సైల్స్ లాగా దూసుకెళ్తుంటే ..సీనియర్ లీడర్లు జీపీఎస్ లాగా దారి చూపుతున్నారని చెప్పడం ఆసక్తికరంగా మారింది. ఏ మిస్సైల్ టార్గెట్‌ను చేజ్ చేయాలన్నా జీపీఎస్ మస్ట్ అన్నారు లోకేశ్. ఏపీ అభివ ృద్ధికి యువనేతలంతా మిస్సైళ్లలా పనిచేస్తుంటే..సీనియర్ నాయకులు జీపీఎస్‌లా మార్గదర్శకత్వం చేస్తున్నారని తెలిపారు. సీఎం చంద్రబాబు, అశోక్ గజపతిరాజు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు జీపీఎస్‌లైతే..కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యేలు, తాను మిస్సైళ్లమని స్పష్టం చేశారు. అదే వేదికపై సీనియర్ లీడర్లు కూడా లోకేశ్‌కు ఎలివేషన్ ఇవ్వడం మరింత ఇంట్రెస్టింగ్ డిస్కషన్ అవుతోంది.యువగళం పాదయాత్రకు ముందు లోకేశ్‌ను చాలామంది లీడర్‌గా యాక్సెప్ట్ చేయని పరిస్థితి. అదే లోకేశ్‌ను ఇప్పుడు ఫ్యూచర్ లీడర్‌గా..ఇక చిన్నబాబే తమ పార్టీ అధినేత అన్నట్లుగా చెప్పుకుంటున్నారు. తమ వారసులను కూడా లోకేశ్ వెంట నడిచేలా ప్రోత్సహిస్తున్నారు టీడీపీ లీడర్లు. దీంతో టీడీపీలో టీమ్ లోకేశ్ కీరోల్ అయిపోయింది. ఇష్యూ ఏదైనా..పార్టీలో ఏ చిన్న పాబ్లమ్ ఉన్నా ఇట్టే సమసిపోయేలా చేయడంతో పాటు..నో డౌట్స్, నో కన్‌ఫ్యూజన్స్..వీఆర్ వన్ అనే ఇండికేషన్స్ పంపిస్తున్నారు.టీడీపీని మరో ముప్పై ఏళ్లు పవర్ ఫుల్ పార్టీగా ఉంచేలా..యంగ్ టీమ్‌ను ఎంకరేజ్ చేస్తున్నారు. సేమ్‌టైమ్ ఇప్పటివరకు ముప్పై ఏళ్లుగా పార్టీకి అండగా, పునాదుల్లా నిలిచిన నేతలను కూడా అదే స్థాయిలో గౌరవిస్తున్నారు. సలహాలు, సూచనలు మీవి..దూకుడుగా పనిచేసేది తామంటూ యువనాయకులతో స్ట్రాంగ్ ఫోర్స్‌గా నిలబడుతున్నారు లోకేశ్. ఈ స్ట్రాటజీ టీడీపీకి ఫ్యూచర్ బేస్డ్‌గా ఎంతో యూజ్ అవుతుందని..లోకేశ్ పనితీరు పార్టీకి రోజురోజుకు హైప్ తీసుకొస్తుందని అంటున్నారు తెలుగు తమ్ముళ్లు.

# పర్యాటక శాఖ పరిధిలోకి రుషికొండ ప్యాలెస్



**విశాఖపట్టణం, డిసెంబర్ 19,పెన్ పవర్:**
గత వైసీపీ ప్రభుత్వంలో కోట్లు ఖర్చు పెట్టి వైజాగ్‌లో నిర్మించిన రిషికొండ భవనాన్ని టూరిజం శాఖకు ఆదాయం తెచ్చేలా డెవలప్ చేస్తామన్నారు ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, డోలా బాలవీరాంజనేయస్వామి. రుషికొండ ప్యాలెస్‌ను ఏ విధంగా వినియోగించాలన్న అంశంపై నిర?యం తీసుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీలో వీరు సభ్యులు.గత ప్రభుత్వం అధునాతనంగా నిర్మించిన రిషి కొండ ప్యాలెస్ ఖర్చు 500 కోట్లు అంటూ అప్పటి విపక్షాలైన టీడీపీ, జనసేన పదే పదే ఆరోపించాయి. అయితే తాము అధికారంలోకి వచ్చాక ఆ భవనాన్ని ఎలా వాడాలి అన్నది అర్థం కావడం లేదు అన్నట్టు చెప్పుకొచ్చారు. ప్రతీ నెలా దాని నిర్వహణ ఖర్చు ప్రభుత్వానికి భారంగా మారింది. అందుకే రిషి కొండ ప్యాలస్‌ని ఏం చెయ్యాలి అనే దానిపై చర్చించడానికి మంత్రుల కమిటీ వేసింది ప్రభుత్వం. వారి భేటీ వెలగపూడి సచివాలయంలో జరిగింది. ఈ భేటీలో మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, డోలా బాలవీరాంజనేయస్వామి, పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్, టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి పాల్గొని సుదీరంగా చర్చించారు గత భేటీలో సూచనల మేరకు ప్రజలు, స్టేక్ హోల్డర్స్ అభిప్రాయాన్ని పర్యాటక శాఖ అధికారులు సబ్ కమిటీ ముందుంచారు. రుషికొండ ప్యాలెస్ ను ఏ విధంగా వినియోగించాలన్న అంశంపై వెబ్ సైట్ లో స్పందన కోరగా 1517 మంది ప్రజలు, 44 మంది స్టేక్ హోల్డర్స్ అభిప్రాయం వ్యక్తం చేశారని అత్యధిక శాతం ప్రజలు గత ప్రభుత్వం చేసిన తప్పును త్వరితగతిన సరిదిద్ది ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని కోరారని వెల్లడించారు. మరికొందరు హోటల్, రిసార్ట్, మ్యూజియం, ఆర్ట్ గ్యాలరీ, సైన్స్ ప్లానిటోరియం, మైస్, వెల్ నెస్ సెంటర్ గా, ప్రభుత్వ కార్యాలయంగా వినియోగిస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేసినట్లు సబ్ కమిటీ వెల్లడించింది. అంతిమంగా సంస్థల సమర్థతను పరిగణలోకి తీసుకొని ప్రజలకు ఉపయోగపడుతూనే, ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టేలా రుషికొండ ప్యాలెస్ ను వినియోగించేలా నిర?యం తీసుకుంటామని సబ్ కమిటీ పేర్కొంది. ఈ సందరరేగా హైదరాబాద్ లోని ఫలక్ నామా ప్యాలెస్ కట్టడాన్ని సహజత్వం కోల్పోకుండా ఏ విధంగా వినియోగిస్తున్నారనే అంశాన్ని ఉదహరించారు.మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, డోలా బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం రుషికొండపై పర్యాటక శాఖకు అధిక ఆదాయాన్నిచ్చే హరిత రిసార్ట్ స్థానంలో విజయనగర, కళింగ, చోళ, పల్లవ, గజపతి, వేంగి, ఈస్టర్న్ గంగ తదితర పేర్లతో కూడిన 7 బ్లాక్ లతో 19,968 చదరపు మీటర్లలో రాజప్రాసాదం లాంటి ప్యాలెస్ ను నిర్మించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వ నిర?యం వల్ల ప్రస్తుతం ప్రతి నెలా 25-30 లక్షల మెయింటెనెన్స్ చార్జీల భారం పడుతోందన్నారు. ఈ నేపథ్యంలో త్వరితగతిన వినియోగంలోకి తీసుకువచ్చేందుకు ప్రజలు, స్టేక్ హోల్డర్స్ అభిప్రాయాన్ని తీసుకున్నామని త్వరలోనే దీన్ని పర్యాటక శాఖకు ఆదాయం వచ్చేలా, ప్రజలకు కూడా ఉపయోగపడేలా సముచిత నిర?యం తీసుకుంటామన్నారు. ఇప్పటికే టాటా, అట్మోస్ఫియర్ కోర్, ఐహెచ్ సీఎల్, హెచ్ఈఐ తదితర సంస్థలు ప్యాలెస్ ను ఏ విధంగా వినియోగిస్తే బాగుంటుందో తమ అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లిబుచ్చాయని, మరికొన్ని విదేశీ సంస్థలు కూడా అభిప్రాయాన్ని వ్యక్తం చేశాయన్నారు. కొన్నింటికి పూర్తిస్థాయి స్పష్టం రావాల్సి ఉందన్నారు. మరో భేటీకి పూర్తి స్పష్టత వస్తుందని అనంతరం రెండు మూడు ప్రతిపాదనలు కేబినెట్ ద ృష్టికి తీసుకెళ్లి ఆ తర్వాత సీఎం చంద్రబాబునాయుడు సూచనల మేరకు తుది నిర?యం తీసుకుంటామన్నారు. సాధ్యమైనంత త్వరగా మరోసారి భేటీ అయి రుషికొండ ప్యాలెస్ పై కీలక నిర?యం తీసుకుంటామని సబ్ కమిటీ పేర్కొంది. సమావేశంలో పర్యాటక శాఖ అధికారులు రుషికొండ ప్యాలెస్ కు సంబంధించిన ప్రజెంటేషన్ ఇచ్చారు.

# సిమలో సైలెంట్ వేవ్...

**కర్నూలు, డిసెంబర్ 19,పెన్ పవర్:**
రాయలసీమలో వైసీపీ క్రమంగా పుంజుకునట్లు కనిపిస్తుంది. కూటమి పార్టీ నేతల్లో విభేదాలతో పాటు వైసీపీ పట్ల సానుకూలత ఒకరకంగా వైసీపీకి వచ్చే ఎన్నికల్లో కలసి వచ్చే అంశంగా కనిపిస్తుంది. రాయలసీమలో మొత్తం యాభై రెండు శాసనసభ నియోజకవర్గాలున్నాయి. అయితే సిట్టింగ్ ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుండటంతో పాటు పంటలకు సరైన గిట్టుబాటు ధర లభించకపోవడంతో పాటు రాజధాని అమరావతికే తెచ్చిన రుణాలన్నీ పెడుతున్నారన్న ప్రచారం కూడా కూటమి పార్టీలకు ఇబ్బందికరంగా మారిందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. గత ఎన్నికల్లో ఒక ఊపు ఊపిన కూటమి ఈసారి మాత్రం కొంత ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొన్నాయని ఖచ్చితంగా చెప్పాలి. అందులోనూ ప్రభుత్వం తీసుకుంటున్న నిర?యాల ప్రభావం కూడా కూటమి పై ప్రతికూలత చూపుతుందని అంటున్నారు.గత ఎన్నికల్లో కర్నూలులో పథ్నాలుగు స్థానాలుంటే రెండు స్థానాల్లో మాత్రమే వైసీపీ గెలిచింది. అది కూడా ఆలూరు, మంత్రాలయంలో మాత్రమే ఫ్యాన్ పార్టీ గలిచింది. ఆదోనిలో బీజేపీ, మిగిలిన పదకొండు నియోజకవర్గాల్లో టీడీపీ విజయం సాధించింది. అనంతపురం
జిల్లాలో పథ్నాలుగు నియోజకవర్గాలుంటే కూటమి గత ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసింది. ధర్మవరంలో మాత్రం బీజేపీ గెలిచింది. మిగిలిన పదమూడు చోట్ల టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. కడపలో పది నియోజకవర్గాలుంటే అందులో మూడింటిలో వైసీపీ మిగిలిన చోట్ల టీడీపీ, జనసేన, బీజేపీ గెలుచుకున్నాయి. వైసీపీ బద్వేలు, కడప, మైదుకూరుల్లో మాత్రమే గెలిచింది. ఇక చిత్తూరు జిల్లాలో పథ్నాలుగు నియోజకవర్గాలుంటే రెండింటిలో మాత్రమే వైసీపీ గెలిచింది. తంబళ్లపల్లి, పుంగనూరులో వైసీపీ గెలుపొందగా తిరుపతిలో జనసేన గెలిచింది.ఇప్పటికే కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో పరిస్థితులు మారాయన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఇక్కడ కూటమి నేతలు యాక్టివ్ గా లేకపోవడంతో పాటు వైసీపీ నేతలు క్రమంగా బలం పుంజుకుంటున్నట్లు కనపడుతుంది. ఇక వచ్చే ఏడాది ప్రారంభంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వైసీపీ మరింత బలపడే అవకాశాలున్నాయని అంటున్నారు. వేవ్ ఇప్పుడు సీమ జిల్లాల్లో మారిందన్నది నిఘా వర్గాలు కూడా ప్రభుత్వానికి అందించినట్లు సమాచారం. ప్రజల్లో అధికార పార్టీపై ఎప్పుడూ అసంత ృప్తి ఉంటుంది. అది ప్రతిపక్ష పార్టీకి కొంత అనుకూలంగా మారుతుంది. మరొకవైపు జగన్ ను సీమ ప్రాంత వాసిగా చూడటంతో మరికొంత ప్లస్ అయిందని అంటున్నారు. మరి చివర వరకూ ఇదే పరిస్థితి కొనసాగితే మాత్రం రాయలసీమలో కూటమికి కష్టాలు.. వైసీపీకి వేవ్ మామూలుగా ఉండవన్న విశ్లేషణలు బలంగా వినిపిస్తున్నాయి.

## బుమ్రా, శాంసన్, సుందర్ ఇన్.. సౌతాఫ్రికాపై ఐదో టీ20లో ఆ ముగ్గురిపై వేటు



**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికాతో ఐదో టీ20లో గెలుపే లక్ష్యంగా టీమిండియా బరిలోకి దిగుతోంది. శుక్రవారం (డిసెంబర్ 19) అహ్మదాబాద్ వేదికగా నరేంద్ర మోడీ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ లో విజయం సాధిస్తే భారత జట్టు 3-1 తేడాతో విజయం సాధిస్తుంది. నాలుగో టీ20 పొగమంచు కారణంగా రద్దు కావడంతో ఐదో టీ20లో ఇండియా, సౌతాఫ్రికా జట్లు ఖచ్చితంగా విజయం సాధించాలనే లక్ష్యంతో ఉన్నాయి. తొలి మూడు టీ20 మ్యాచ్ లు చూసుకుంటే.. భారత జట్టుకు రెండు విజయాలు బౌలింగ్ ద్వారానే వచ్చాయి. దీంతో చివరి టీ20లో భారత జట్టు బ్యాటింగ్ పై ఫోకస్ చేయనుంది.

మూడో టీ20లో గెలిచి ఫుల్ జోష్ లో ఉన్న టీమిండియా ఐదో టీ20లో మూడు మార్పులు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. వ్యక్తిగత కారణాలతో మూడో టీ20కి దూరమైన బుమ్రా.. చివరి టీ20కి జట్టులోకి వచ్చేశాడు. హర్షిత్ రానా స్థానంలో బుమ్రా జట్టులోకి రానున్నాడు. కుల్దీప్ యాదవ్ స్థానంలో వాషింగ్ టన్ జట్టులోకి రానున్నాడనే వార్తలు వస్తున్నాయి. అక్షర్ పటేల్ జట్టుకు దూరం కావడంతో బ్యాటింగ్ డెప్త్ కోసం సుందర్ ప్లేయింగ్ 11లో చోటు దక్కించుకునే ఛాన్స్ ఉంది. ఓపెనర్ శుభమాన్ గిల్ స్థానంలో సంజు శాంసన్ ప్లేయింగ్ 11 లోకి రానున్నాడు. నాలుగో టీ20 మ్యాచ్ కు ముందు గిల్ పాదానికి గాయమైంది. గిల్ అహ్మదాబాద్ వెళ్లినా చివరి టీ20 ఆడే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఈ మూడు మార్పులు మినహాయిస్తే ఎలాంటి సంచలన మార్పులు చోటు చేసుకోకపోవచ్చు.

సఫారీల చేతిలో 0%--%2తో టెస్ట్ సిరీస్ కోల్పోయిన ఇండియా వన్డే సిరీస్‌ను గెలిచి కాస్త ఉపశమనాన్ని కలిగించింది. ఇప్పుడు టీ20 సిరీస్‌ను కూడా కైవసం చేసుకుంటే టీ20 వరల్డ్ కప్ ముంగిట జట్టు ఆత్మవిశ్వాసం రెట్టింపవుతుంది. పొగమంచు వల్ల నాలుగో టీ20 రద్దు కావడంతో ఈ మ్యాచ్‌లో ఇరుజట్లు గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నాయి. సూర్యకుమార్ ఫామ్‌పై తీవ్ర ఆందోళన కొనసాగుతోంది. ఈ ఏడాది 20 మ్యాచ్‌లు ఆడిన అతను 18 ఇన్నింగ్స్‌ల్లో ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేదు. 14.20 సగటుతో 213 రన్స్ మాత్రమే చేశాడు. దీనికి తోడు శుభ్‌మన్ గిల్ టీ20 సెటప్‌కు సరిపోవడం లేదు. అతని కోసం ఓపెనింగ్‌లో అభిషేక్ శర్మతో మంచి జోడీ కుదిరిన శాంసన్‌ను తప్పించడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇప్పటివరకు ఇరు జట్ల మధ్య నాలుగు టీ20మ్యాచ్ లు జరిగాయి. ఇండియా 2-1 ఆధిక్యంలో నిలిచింది. తొలి టీ20లో ఇండియా గెలిస్తే.. సఫారీలు రెండో టీ20లో విజయం సాధించారు. మూడో టీ20లో అదిరిపోయే కంబ్యాక్ ఇచ్చిన టీమిండియా.. అలవోక విజయాన్ని అందుకుంది. తాజాగా నాలుగో టీ20 పొగమంచు కారణంగా రద్దయింది. సిరీస్ లోని చివరి మ్యాచ్ శుక్రవారం (డిసెంబర్ 19) అహ్మదాబాద్ వేదికగా నరేంద్ర మోడీ స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ లో ఇండియా గెలిస్తే 3-1 తేడాతో సిరీస్ గెలుస్తుంది. ఒకవేళ సౌతాఫ్రికా గెలిస్తే సిరీస్ 2-2తో సమం అవుతుంది.

## శ్రీలంకతో అండర్-19 ఆసియా కప్ సెమీ ఫైనల్.. టీమిండియా టార్గెట్ ఎంతంటే..?





**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీలంకతో జరుగుతున్న అండర్-19 ఆసియా కప్ సెమీ ఫైనల్లో టీమిండియా బౌలర్లు రాణించారు. శుక్రవారం (డిసెంబర్ 19) దుబాయ్ వేదికగా ఐసీసీ అకాడమీలో జరుగుతున్న మ్యాచ్ లో వర్షం కారణంగా 50 ఓవర్లకు జరగాల్సిన మ్యాచ్ 20 ఓవర్లకు కుదించారు. భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక ఒక మాదిరి స్కోర్ కే పరిమితమైంది. నిరీ?త 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 138 పరుగులు చేసింది. 42 పరుగులు చేసిన చమిక హీనతిగల టాప్ స్కోరర్ గా నిలిచాడు. భారత బౌలర్లలో కనిష్క్ చౌహాన్, హెనిల్ పటేల్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. కిషన్ కుమార్ సింగ్,దీపేష్ దేవేంద్రన్,ఖిలాన్ పటేల్ తలో వికెట్ పడగొట్టారు. వర్షం కారణంగా మొదట బ్యాటింగ్ చేయాల్సిన వచ్చిన శ్రీలంకకు మంచి ఆరంభం లభించలేదు. ఆ జట్టు 28 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. దుల్నిత్ సిగేరా (1), విరాన్ చాముదిత (19), కవిజ గమాగే (2) ముగ్గురూ తక్కువ స్కోర్ కే ఔటై నిరాశపరిచారు. ఈ దశలో శ్రీలంక జట్టును విమత్ దిన్సారా, చమిక హీనతిగల ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్లారు. జట్టు వికెట్ల పతనాన్ని ఆపుతూ భాగస్వామ్యాన్ని నిర్మించి జట్టును ఆదుకున్నారు. నాలుగో వికెట్ కు 45 పరుగులు జోడించిన తర్వాత లంక కెప్టెన్ విమత్ దిన్సారాను కనిష్క్ చౌహాన్ పెవిలియన్ కు పంపాడు. కెప్టెన్ ఔట్ కావడంతో శ్రీలంక 73 పరుగుల వద్ద నాలుగో వికెట్ ను కోల్పోయింది. కిత్మా విథనాపతిరణ, ఆదం హిల్మీ కూడా ఎక్కువ సేపు క్రీజ్ లో నిలబడలేకపోవడంతో లంక జట్టు 84 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో సేథ్మికా సెనెవిరత్నే, చమిక హీనతిగల అదుతేంగా ఆడుతూ లంక జట్టుకు ఒక మాదిరి స్కోర్ ను అందించారు. సేథ్మికా సెనెవిరత్నే 22 బంతుల్లోనే 30 పరుగులు చేసి చివర్లో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఓకే మాదిరి టార్గెట్ తో బరిలోకి దిగిన ఇండియా ప్రస్తుతం 5 ఓవర్లు ముగిసేసరికి 2 వికెట్ల నష్టానికి 30 పరుగులు చేసింది. వైభవ్ సూర్యవంశీ (9), ఆయుష్ మాత్రే (7) స్వల్ప స్కోర్ కే ఔటయ్యారు

## శ్రీలంకతో అండర్-19 ఆసియా కప్ సెమీ ఫైనల్.. టీమిండియా టార్గెట్ ఎంతంటే..?






**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీలంకతో జరుగుతున్న అండర్-19 ఆసియా కప్ సెమీ ఫైనల్లో టీమిండియా బౌలర్లు రాణించారు. శుక్రవారం (డిసెంబర్ 19) దుబాయ్ వేదికగా ఐసీసీ అకాడమీలో జరుగుతున్న మ్యాచ్ లో వర్షం కారణంగా 50 ఓవర్లకు జరగాల్సిన మ్యాచ్ 20 ఓవర్లకు కుదించారు. భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక ఒక మాదిరి స్కోర్ కే పరిమితమైంది. నిరీ?త 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 138 పరుగులు చేసింది. 42 పరుగులు చేసిన చమిక హీనతిగల టాప్ స్కోరర్ గా నిలిచాడు. భారత బౌలర్లలో కనిష్క్ చౌహాన్, హెనిల్ పటేల్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. కిషన్ కుమార్ సింగ్,దీపేష్ దేవేంద్రన్,ఖిలాన్ పటేల్ తలో వికెట్ పడగొట్టారు. వర్షం కారణంగా మొదట బ్యాటింగ్ చేయాల్సిన వచ్చిన శ్రీలంకకు మంచి ఆరంభం లభించలేదు. ఆ జట్టు 28 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. దుల్నిత్ సిగేరా (1), విరాన్ చాముదిత (19), కవిజ గమాగే (2) ముగ్గురూ తక్కువ స్కోర్ కే ఔటై నిరాశపరిచారు. ఈ దశలో శ్రీలంక జట్టును విమత్ దిన్సారా, చమిక హీనతిగల ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్లారు. జట్టు వికెట్ల పతనాన్ని ఆపుతూ భాగస్వామ్యాన్ని నిర్మించి జట్టును ఆదుకున్నారు. నాలుగో వికెట్ కు 45 పరుగులు జోడించిన తర్వాత లంక కెప్టెన్ విమత్ దిన్సారాను కనిష్క్ చౌహాన్ పెవిలియన్ కు పంపాడు. కెప్టెన్ ఔట్ కావడంతో శ్రీలంక 73 పరుగుల వద్ద నాలుగో వికెట్ ను కోల్పోయింది. కిత్మా విథనాపతిరణ, ఆదం హిల్మీ కూడా ఎక్కువ సేపు క్రీజ్ లో నిలబడలేకపోవడంతో లంక జట్టు 84 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో సేథ్మికా సెనెవిరత్నే, చమిక హీనతిగల అదుతేంగా ఆడుతూ లంక జట్టుకు ఒక మాదిరి స్కోర్ ను అందించారు. సేథ్మికా సెనెవిరత్నే 22 బంతుల్లోనే 30 పరుగులు చేసి చివర్లో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఓకే మాదిరి టార్గెట్ తో బరిలోకి దిగిన ఇండియా ప్రస్తుతం 5 ఓవర్లు ముగిసేసరికి 2 వికెట్ల నష్టానికి 30 పరుగులు చేసింది. వైభవ్ సూర్యవంశీ (9), ఆయుష్ మాత్రే (7) స్వల్ప స్కోర్ కే ఔటయ్యారు

# జమ్ము బ్యూటీ అరవ స్టార్లతో బిజీ!



మిషా నారంగ్ సాధారణ దుస్తులలో అప్రయత్నంగా మనోజ్ఞతను ప్రదర్శిస్తుంది





నేహా శెట్టి మెత్తని గులాబీ చీరలో అబ్బురపరిచింది, కాలాతీత గాంభీర్యాన్ని ఆలింగనం చేసుకుంది

శ్రద్ధా శ్రీనాధ్ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. %-%జెర్సీ%-%తో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన అమ్మడు తొలి సినిమాతోనే మంచి పెర్ఫార్మర్ గా ప్రూవ్ చేసుకుంది. %-%జోడీ%-,-% కృష్ణా అండ్ హిజ్ లీలా%-, -%మెకానిక్ రాకీ%-, -%డాకు మహారాజ్%-% లాటి చిత్రాల్లో నటించింది. కానీ నటిగా మాత్రం టాలీవుడ్ లో స్థిరపడలేకపోయింది. అందం, అభినయం అన్ని ఉన్నా? బిజీ స్టార్ గా మారలేకపోయింది. అందుకు ట్యాలెంట్ ఒక్కటే ఉంటే సరిపోదు. గ్లామర్ పాత్రలకు సై అంటే నిలబడగలం అన్న విషయాన్ని అమ్మడు ఆరంభంలోనే గుర్తించింది. ఆ రకంగా వచ్చిన చాలా అవకాశాలను వదలుకుంది.

**నాలుగేళ్ల తర్వాత బిజీ:**

నటిగా కొన్ని పరిమితులు విధించుకునే పని చేసింది. దీంతో ఆమె కంటే వెనుకొచ్చిన చాలా మంది తారలు అగ్ర హీరోయిన్లగా ఎదిగారు. ఇండస్ట్రీలో గ్లామర్ పాత్రలకు వచ్చే గుర్తింపు పెర్ఫార్మెన్స్ ఓరియేంటెడ్ పాత్రలకు రాదు? అన్నది ఈ బ్యూటీ విషయంలో మరోసారి ప్రూవ్ అయింది. %-% జెర్సీ%-% తర్వాత రెండుమూడు సినిమాలు వెంట వెంటనే చేసినా ఆ తర్వాత కొత్త ఛాన్సులందుకోవడానికి ఏకంగా నాలుగేళ్లు సమయం పట్టింది. ఇదంతా అమ్మడి గ్రాఫ్ పరిశీలిస్తే అర్ధమైన విషయం. చివరిగా సొగసరి తెలుగులో కమిట్ అయిన చిత్రం %-%కలియుగం 2064%- .

**రెండు సినిమాలతో బిజీ:**

కానీ ఈ సినిమా ఇంకా రిలీజ్ అవ్వలేదు. ఏడాది కాలంగా సెట్స్ లోనే ఉంది. అప్పటి నుంచి ఎలాంటి అప్ డేట్ కూడా రాలేదు. మరి శ్రద్ధా శ్రీనాద్ తాజా అప్ డేట్ ఏంటి? అంటే అరవ స్టార్లతో బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది విష్ణు విశాల్ కి జోడీగా -ఆర్యన్- అనే చిత్రంలో నటించింది. ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్ లో అమ్మడు పేరుకే హీరోయిన్ తప్ప! అందులో శ్రద్ధాకి పెద్దగా గుర్తింపు అంటూ లేదు. ప్రస్తుతం %-%బ్రో కోడ్%-% అనే చిత్రంలో నటిస్తోంది. ఇదీ డీలే అవుతోన్న ప్రాజెక్ట్ . రెండు నెలల క్రితమే ప్రారంభమైంది. కానీ ఆ తర్వాత మళ్లీ ఎలాంటి అప్ డేట్ లేదు.

**అక్కడ ఎంట్రీకి భిన్నంగా:**

నటిగా కన్నడ, మలయాళ భాషల్ని కూడా టచ్ చేసింది. బాలీవుడ్ లో మాత్రం ఇంకా అడుగులు పెట్టలేదు. మరి కొత్త ఏడాదిలో అక్కడా అవకాశాల కోసం ప్రయత్నాలు మొదలు పెడుతుందేమో చూడాలి.

అమ్మడు నేటివ్ జమ్మ అండ్ కశ్మీర్. ఈ ప్రాంతం నుంచి వచ్చే బ్యూటీలు ముందుగా బాలీవుడ్ లోనే అడుగు పెడతారు. అటుపై సౌత్ సినిమాలపై దృష్టి పెడతారు. శ్రద్ధా శ్రీనాధ్ మాత్రం అందుకు భిన్నంగా మాలీవుడ్ లో లాంచ్ అయి అటుపై ఇతర భాషల్లోకి ఎంట్రీ ఇచ్చింది. మరి ఈ బ్యూటీ మళ్లీ టాలీవుడ్ ప్రయత్నాలు చేస్తుందా? అన్నది చూడాలి.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At Shop No: 9, Bunny Xerox, Rtc Comlex, Kavali, Nellore Dist, Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2835" e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965